1
నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం 21 జనవరి 2023

కంటివెలుగు కార్యక్రమాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలో జరుగుతున్న కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆయన కోరారు కంటి వెలుగు కార్యక్రమంలో 18 సంవత్సరాలు ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనార్ధన్ రెడ్డి ఎంపీఓ కాజా మొయినుద్దీన్ పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు మాధవ్ జాదవ్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు మోహన్ రెడ్డి భరోసా



నవ తెలంగాణ-రాయపోల్: బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని, ఎవరు కూడా అధైర్య పడవద్దని బీఆర్ఎస్ దుబ్బాక సీనియర్ నాయకులు, ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి మోహన్ రెడ్డి అన్నారు. రాయపోల్ మండలంలో రామ్ సాగర్, కొత్తపల్లి గ్రామాలలో పార్టీ కార్యకర్తలు మృతి చెందగా శుక్రవారం ఆ కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంసాగర్ బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు రాగి చంద్రం కుమారుడు అకాల మరణం చాలా బాధాకరమని, ఆయన మరణం తీరని లోటని అన్నారు. వారి కుటుంబానికి 6 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. కొత్తపల్లి గ్రామంలోని ఇటీవల ఆత్మహత్య చేసుకున్న లాలు కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.8 వేల ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో రాయపోల్ జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా, కొత్తపల్లి ఉపసర్పంచ్ మల్లేశం, నాయకులు రామకృష్ణ, ఆంజనేయులు, స్వామి, రాజు, నవీన్, యాదగిరి, మల్లేష్, ప్రశాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



నవ తెలంగాణ-సిద్దిపేట

నేటి సమకాలీన పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ డాక్టర్ రఘురాం సూచించారు. శుక్రవారం కోర్టు ఆవరణలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ క్యాంప్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి వైద్యులతో ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటిస్తూ, ఎవరి ఆరోగ్యాన్ని వాళ్ళే సంరక్షించుకోవాలని అన్నారు. సుమారు 300 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను వైద్యులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి భవాని, లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ స్వాతి రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, కార్యదర్శి సత్యనారాయణ, సీనియర్ న్యాయవాదులు సాయిబాబా, హరిచంద్ర , లయన్స్ క్లబ్ ప్రతినిధులు రమేష్, నర్సింలు, ఆర్ వి ఎం వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటికీ అందని పంటరుణాలు



- సాగు పెట్టుబడుల కోసం అన్నదాతల వెతుకులాట
- పట్టించుకోని బ్యాంకు అధికారులు
- జిల్లా కలెక్టర్ స్పందించాలని రైతుల వేడుకోలు

నవ తెలంగాణ- గజ్వేల్

పంట పెట్టుబడి డబ్బుల కోసం బ్యాంకుల చుట్టూ తిరిగినా రైతులకు ఇబ్బందులే ఎదురవుతున్నాయి. ఖరీఫ్, యాసంగి పంటలకు పెట్టుబడి డబ్బుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించక తప్పడం లేదు. బ్యాంకుల చుట్టూ రైతులు తిరిగి తిరిగి అలసిపోయారు. సిద్దిపేట జిల్లాలో వర్షాకాలం, యాసంగి సీజన్లకు రూ.2,664 కోట్ల పంట రుణాలను బ్యాంకులు అందించాల్సి ఉండగా ఇందులో సగం సాయం కూడా అందడం లేదు. దీంతో రైతులు బ్యాంకుల పంట రుణాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో రూ.1,600 కోట్లు లక్ష్యం కాగా 47 శాతమే చేరుకున్నారు. ప్రస్తుతం యాసంగి సీజన్లో రూ 1,064 కోట్లు లక్ష్యానికి ఇప్పటివరకు 46 శాతం మాత్రమే ఇచ్చారు. దీంతో 60 శాతం మంది రైతులు రుణ సాయం కోసం ఎదురుచూస్తూ విరమించుకొని వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరుగుతున్నారు. వర్షాకాలంలో ఈ ప్రక్రియ లక్ష్యానికి దూరంగా ఉండటంతో రైతుల పెట్టుబడి అందక క్రియ ఇబ్బందులకు గురయ్యారు. తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవడంతో రైతులకు ఈ కష్టాలు ఎదురవుతున్నాయనే చెప్పాలి. జిల్లాలో 2,81,069 మంది రైతులు ఉండగా, ఖరీఫ్, యాసంగి సీజన్లకు సంబంధించి రూ.2,664 కోట్లకుపైగా గుణాలు ఇవ్వాలనేది ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుంది. వర్షాకాలంలో 1,68,640 మంది రైతులకు రూ.1,600 కోట్లపైగా, యాసంగి సీజన్లో 1,12,429 మంది రైతులకు రూ.1,064 కోట్లపైగా రుణాలు ఇవ్వాలనేది లక్ష్యం. ఖరీఫ్‌లో 5,70 లక్షల ఎకరాలలో పంటలు సాగు చేశారు. పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలు సాగు చేసిన రైతులకు భారీ నష్టాలు వాటిల్లాయి. రుణమాఫీ చేస్తానన్న ప్రభుత్వం చేయకపోవడంతో రైతుకు శాపంగా మారింది. పాత రుణాలు చెల్లిస్తేనే కొత్త రుణాలు ఇస్తామని బ్యాంకు అధికారులు తేల్చి చెప్పడంతో రైతులు నివ్వరపోతున్నారు. కొన్ని బ్యాంకుల్లో మాత్రం తల్లిదండ్రుల పెన్షన్ సైతం జమ చేసుకున్న సంఘటనలు ఎదురవుతున్నాయి. ఇటీవల మర్కుక్ మండలంలో ఇదే దుస్థితి నెలకొంది. పాతబకాయి కిందికి పెన్షన్ జమ చేస్తున్నామని బ్యాంకు అధికారులు చెప్పడంతో రైతు గుండెపోటుతో మృతి చెందాడు. వర్షాకాలంలో రూ.1,600 కోట్ల పంట రుణాల్లో కేవలం రూ.762 కోట్లు మాత్రమే అందించారు. యాసంగి సీజన్లో లక్ష్యం రూ.1,064 కోట్లు ఉండగా కేవలం ఇప్పటివరకు రూ.450 కోట్లు వరకే రుణాలు అందించారు. ప్రధాన పంటలతో పాటు వరితో కలుపుకొని 2,50 లక్షల ఎకరాలపైగా పంటలు సాగులోకి వచ్చే అవకాశం ఉంది. మొక్కజొన్న తదితర పంటలు ఇప్పటికే సాగు చేశారు. వరి సాగు జోరుగా కొనసాగుతోంది. గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్, చేర్యాల తదితర వ్యవసాయ డివిజన్లో వరి సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉంది. రైతుబంధు ద్వారా పెట్టుబడి డబ్బులు జమవుతున్నా రైతులకు సరిపోడం లేదు. పంట పెట్టుబడుల కోసం అధిక వడ్డీలను తీసుకొని రైతులు పంటలు సాగు చేస్తున్నారు. పంట చేతికి వచ్చే సమయంలో అతివృష్టి, అనావృష్టి ఎదురవుతోంది. దీంతో తెచ్చిన పెట్టుబడులు రైతులకు భారంగా మారుతోంది. చేతికి వచ్చిన పంట విక్రయించి వడ్డీ వ్యాపారులకే వడ్డీతో సహా చెల్లించే పరిస్థితి ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు. గత రెండు దశాబ్దాలుగా రైతులు ఈ దుస్థితిని ఎదుర్కొంటున్నారు. అతివృష్టి, అనావృష్టితో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎలాంటి నష్ట పరిహారం అందించలేదు. ఎనిమిది సంవత్సరాలలో మరిన్ని అప్పులైనట్లు రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం కూడా రైతులకు రుణమాఫీ చేయకుండా 8 సంవత్సరాల నుంచి ఇబ్బందులకు గురిచేస్తోంది. రుణమాఫీ చేస్తే ఎంతోకొంత ఆసరాగా ఉండేదని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు పంట రుణాలు అందించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

దర్గాలో సమర్పించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని కల్‌బేమాల్ గ్రామంలో గల హజ్రత్ సయ్యద్ నవాజుద్దీన్ బాబా దర్గా గంధం ఉత్సవాల్లో ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు, ఎమ్మెల్సీ తనయుడు తన్వీర్ పాల్గొని ప్రార్థలు చేసి గంధం సమర్పించారు. కాగా వారిని శాలువా పూలమాలతో సన్మానించారు. కల్‌బేమల్ సర్పంచ్ మహిపాల్, కో ఆప్షన్ మెంబర్ రహీం, ఆత్మ కమిటీ చైర్మెన్ పెంట రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ షేక్ ఫరీద్, మామిడిగి తుక్కారెడ్డి, ఉత్సవ నిర్వాహకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ



నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని గంగారం గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు బీసీ కుల గణన, బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిఎస్పి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిపల్లి బాలయ్య, అసెంబ్లీ అధ్యక్షులు వినోద్ కుమార్, జిల్లా కార్యదర్శులు గంగిరి శ్రీధర్, నడిమింటి దావీదు, మహిళ కన్వీనర్ పల్లవి గారు సీనియర్ నాయకులు, మండల అధ్యక్షుడు మహిపాల్, దేవదాస్ మండల కార్యదర్శి లక్ష్మణ్, గ్రామ కమిటీ నాయకులు పుష్పరాజు మరియు నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు



నవతెలంగాణ-న్యాల్‌కల్

ఉపాధ్యాయులు విధి నిర్వాహణలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చ ర్యలు తప్పవని మండల విద్యాధికారి మారుతి రాథోడ్ అన్నారు. 'సర్కార్ బడుల్లో విద్యాబోధన అస్తవ్యస్తం' అనే శీర్షికన శుక్రవారం ప్రచురితమైన వార్తకు విద్యాధికారి స్పందించి.. చాల్కి కాంప్లెక్స్ పరిధిలోని చాల్కి, చీకుర్తి పాఠశా లలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సక్రమంగా విధులు నిర్వహించని ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలలో పదోతరగతి విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధచూపి విద్యను అభ్యసించాలని సూచించారు. చాల్కి హెచ్ఎం మీనా కుమారి, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలంలోని ఇటిక్యాల, అనంతసాగర్ గ్రామాల్లో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ఆకస్మికంగా పరిశీలించారు. కార్యక్రమంలో విజయవంతం చేయాలని వైద్యులకు తెలిపారు. ఏరోజు ఆరోజు రిపోర్ట్ చేయాలని సూచించారు. రోగుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఎంపీపీ బాలేశంగౌడ్, బీఆరెస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, స్థానిక సర్పంచ్ రవికంటి చంద్రశేఖర్ గుప్త లు శాలువవాలతో ఘనంగా సన్మానించారు.

భక్తులకు ఇబ్బందులు కలగకూడదు

అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్



నవతెలంగాణ-మెదక్ రూరల్

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఏడుపాయల వనదుర్గా భవానీ మాత దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ సూచించారు. ఏడుపాయల జాతర సన్నాహక ఏర్పాట్లపై శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మరో అదనపు కలెక్టర్ రమేష్, డీఎస్పీ సైదులుతో కలిసి సమీక్షిస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఫిబ్రవరి 18 నుంచి మూడు రోజుల పాటు జరిగే జాతరకు జిల్లా నలుమూలల నుండే గాక పొరుగు జిల్లాల నుంచి 8 లక్షలకుపైగా భక్తులు వచ్చే అవకాశముందన్నారు. ఫిబ్రవరి 18న మహాశివరాత్రి, 19న బండ్లు తిరుగుట, 20న రథోత్సవం ఉంటుందన్నారు. అందు కనుగుణంగా గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లపై ఆర్‌డీఓ, డీఎస్పీ, సంబంధిత అధికారులు ప్రాథమికంగా ఏడుపాయలను సందర్శించి కార్యాచరణ రూపొందించి ఈ నెల 24 లోగా నివేదిక అందజేయాలని సూచించారు. జాతరకు పోతంశెట్టిపల్లి, నాగసానపల్లి ప్రాంతాల ద్వారా భక్తులు వచ్చే అవకాశమున్నందున ట్రాఫిక్, పార్కింగ్‌కు ఇబ్బందులు కలగకుండా చూడడంతో పాటు నీటి ప్రమాద ప్రాంతాలను గుర్తించి గట్టి పోలీసు బందోబస్తు, బ్యారికేడింగ్, సీసీ కెమెరాలు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. జాతరకు నాలుగు రోజుల ముందు సింగూరు నుంచి ఘనపూర్ ఆయకట్టు కు 0.45 టీఎంసీల నీటిని విడుదల చేయాలన్నారు. వంద మంది గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని నీటిపారుదల, మత్స్య శాఖాధికారులకు సూచించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా మంచి నీటి కుళాయిలు, ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని, స్నానాలు చేయుటకు షవర్లు, మహిళలు బట్టలు మార్చుకొనుటకు గదులు, శౌచాలయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గత జాతరలో శానిటేషన్ బాగా చేశారని, ఈ సరి కూడా అవసరమైన ప్రాంతాలలో డ్రమ్ములు ఏర్పాటు చేసి రోజువారీ చెత్తను తొలగిస్తూ ట్రాక్టర్ ల ద్వారా చెత్తను తరలించాలని, ఆయా ప్రాంతాలను క్లోరినేషన్ చేయాలని జిల్లా పంచాయతీ అధికారికి సూచించారు. 5 ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేస్తూ మందులతో పాటు అత్యవసరంగా రెండు 108 అంబులెన్స్ వాహనాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ఆర్టీసీ బస్సులు నడపాలని, బస్ స్టాండ్ నుంచి దేవస్థానం వరకు ఉచిత బస్సులు నడపాలని ఆర్టీసీ డిపో మేనేజర్‌కు సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అవసరమైన ఫీడర్లు ఏర్పాటు చేయాలని, అగ్నిప్రమాదాల నివారణకు వాహనాలు, బులెట్ వాహనాలు ఏర్పాటు చేయాలని, ఆరోగ్యమైన జీవాలు ఉండేలా చూడాలని అగ్నిమాపక అధికారికి విద్యుత్,అగ్నిమాపక, పశు సంవర్ధక శాఖాధికారులకు సూచించారు. అక్రమ మద్యం అమ్మకాలు జరుగకుండా చూడాలని ఆబ్కారీ శాఖాధికారికి, వ్యాపారులు ఇష్టం వచ్చిన ధరలకు వస్తువులు విక్రయించకుండా, తూకాలలో మోసం చేయకుండా పరిశీలించాలని ఫుడ్ ఇన్స్పెక్టర్ కు, చెట్లు నరకకుండా చూడాలని అటవీ అధికారులకు సూచించారు. రంగురంగుల విద్యుత్ దీపాలు, పాండల్స్, పూలతో ఆలయాన్ని అలంకరించవలసినదిగా ఆలయ ఈ.ఓ. కు సూచించారు. త్వరలో ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి కార్యక్రమాలకు తుదిరూపు ఇస్తామని ప్రతిమ సింగ్ అన్నారు. సమావేశంలో జెడ్పి సీఈఓ శైలేష్, డిఆర్‌డిఓ శ్రీనివాస్, ఆర్డీఓ సాయిరాం, నీటిపారుదల అధికారి శ్రీనివాస్ రావు , డిపిఓ సాయిబాబ , ట్రాన్స్కో ఎస్ ఈ జానకిరామ్, దేవాదాయ సహాయ కమీషనర్ సుధాకర్, కార్య నిర్వహణాధికారి సార శ్రీనివాస్, ఇతర జిల్లా అధికారులు రజాక్, విజయ శేఖర్ రెడ్డి, సుధాకర్, రవి చందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు చేయాలి




నవతెలంగాణ-నంగునూరు

గ్రామీణ పేద ప్రజల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు అందేలా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాశీనాథ్ సూచించారు. శుక్రవారం నంగునూరు మండలం ఖానాపూర్, అంక్షాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాలను తనిఖీ చేసి మాట్లాడారు. సిబ్బంది గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించి శిబిరాలకు వచ్చేలా చూడాలన్నారు. ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా అంత మందికి పరీక్షలు నిర్వహించారో, ఎంతమందికి అద్దాలు పంపిణీ చేశారని వివరాలు తెలుసుకున్నారు. అలాగే ఖానాపూర్ కంటి వైద్య శిబిరాన్ని జిల్లా పంచాయతీరాజ్ అధికారి దేవకీదేవి సందర్శించి శిబిరం వద్ద అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అజీముద్దీన్, ఎంపీడీవో వేణుగోపాల్, వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ నాయక్, డాక్టర్ అంజలి రెడ్డి, వైద్య సిబ్బంది, అంగన్వాడి, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ



నవ తెలంగాణ-మెదక్ టౌన్

గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జిల్లా పంచాయతీ కార్యాలయం లో వినతి పత్రం అందజేశామని సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ అన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు గత 3 నెలల నుంచి వేతనాలు చెల్లించక పోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కౌడిపల్లి లాంటి మండలాల్లో గత 4 నెలలుగా వేతనాలు చెల్లించక పోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


విద్యార్థులకు సహాయం అందజేయాలి



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

గాయాలైన విద్యార్థులకు తక్షణ సహాయం విద్యాశాఖ ద్వారా అందించాలని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు అరవిందు అన్నారు. శుక్రవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు ప్రాథమిక పాఠశాలను ఎస్ఎఫ్ఐ బృందం సందర్శించింది. ఉపాధ్యాయుడు కొట్టిన విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఉపాధ్యాయుడు తప్పు చేస్తే సవరించాలని, కొట్టడం చాలా బాధాకరమని అన్నారు. గాయాలైన విద్యార్థులకు ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం తల్లిదండ్రులుతో మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కర్రోల్ల నవీన్, నాయకులు సంతోష్, మాణిక్, అజయ్ పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవ తెలంగాణ-దౌల్తాబాద్

రెండో విడత కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని వార్డు సభ్యురాలు బందెల లక్ష్మి, అంగన్వాడీ టీచర్ ప్రతిభ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో సేవాబస్తీలో కంటి వెలుగు పత్రాల ద్వారా ప్రజలను చైతన్య పరచడం జరిగిందన్నారు. ఈ రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఉచితంగా పరీక్షలు చేయించి అవసరం ఉన్నవారికి కంటి అద్దాలు, మందులను, అవసరమైన వారికి ఉచితంగా కంటి శాశ్వత చికిత్స ప్రభుత్వం ఉచితంగా చేయిస్తుందని తెలిపారు. ఫిబ్రవరి 6 తేదీ వరకు హెల్త్ క్యాంపు నిర్వహిస్తుందన్నారు.

గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 26న పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించు గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రశాంతంగా జయప్రదం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలీస్ శాఖ సమన్వయంతో పరేడ్ గ్రౌండ్లో ఏర్పాట్లు పూర్తి చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారికి, తహసిల్దార్ కు సూచించారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగం రూపొందించాలని డిపిఆర్‌ఓకు సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల చే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాధికారికి సూచించారు. ఆయా శాఖల అధికారులు తమ తమకు కేటాయించిన విధులను బాధ్యతగా చేయాలన్నారు. టెంట్స్, సిటింగ్ ఏర్పాటు, బారి కేడింగ్, పార్కింగ్, వేదిక ఏర్పాటు అలంకరణ, విద్యుత్ సరఫరా, త్రాగునీటి సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టం తదితర ఏర్పాట్లను చేయాలని ఆయా అధికారులకు సూచించారు.వివిధ శాఖలు నిర్వహించే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రభుత్వ ఫ్లాగ్షిప్ ప్రోగ్రామ్స్ నకు సంబంధించిన శకటాలను ఆయా శాఖల అధికారులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.గణతంత్ర దినోత్సవ వేడుకలకు అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రమణ కుమార్, అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, జడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్‌డీఓ శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ జేడి నరసింహారావు, డీఈఓ రాజేష్, డీటీఓ కవిత, డిపిఓ సురేష్ మోహన్, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్,పౌర సరఫరాలు, పశుసంవర్ధక, ఉద్యాన, వైద్య ఆరోగ్య, సంక్షేమ, పోలీస్,తదితర శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్, రెవిన్యూ డివిజనల్ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

కళలపై గీతమ్‌లో జాతీయ సదస్సు

నవతెలంగాణ-పటాన్‌చెరు

లలిత కళలు, వాటి ప్రాముఖ్యతను తెలియజేసే లక్ష్యంతో గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ 'ప్రదర్శనాత్మక భారతం' (పెర్ఫార్మేటివ్ ఇండియా) పేరిట ఈనెల 27న ఒకరోజు జాతీయ సదస్సును నిర్వహించనున్నట్లు లలిత కళలు విభాగం సమన్వయకర్త, సదస్సు నిర్వాహకురాలు డాక్టర్ మైథిలి మరాట్ అనూప్ శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వెల్లడించారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలోని ఎస్ఎన్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ నత్య విభాగం ప్రొఫెసర్, నటి డాక్టర్ అరుణ భిక్షు ముఖ్య వక్తగా పాల్గొంటారన్నారు. ఐఐటీ బాంబేలోని భాష-సాహిత్య అధ్యయనాల విశ్రాంత ఆచార్యుడు, హిందుస్తానీ శాస్త్రీయ గాయకుడు డాక్టర్ మిలింద్ మల్లే మరో వక్తగా పాల్గొంటారన్నారు. సమకాలీన కాలంలో ప్రదర్శనల సౌందర్యం: డిజిటల్ యుగంలో వాటి తీరుతెన్నులు' అనే అంశంపై నిర్వహించనున్న చర్చాగోష్ఠిలో ఐఐటీ హైదరాబాద్ లోని డిజైన్ విభాగానికి చెందిన డాక్టర్ దీపక్ జాన్ మాథ్యూబీ కేరళకు చెందిన ప్రముఖ థియేటర్ ప్రాక్టీషనర్ ప్రొఫెసర్ చంద్ర దాసన్‌బీ సిలికాన్ ఆంధ్రా విశ్వవిద్యాలయం-ట్రిబుల్ ఐటీ హైదరాబాద్ లోని సంగీత విభాగం అధ్యాపకులు డాక్టర్ టీకేఎల్ సరోజులు పాల్గొంటారని ఆమె వివరించారు.యునెస్కో గుర్తింపు పొందిన సాంప్రదాయ భారతీయ కళారూపం 'కుటియాట్టం'ను సదస్సు ముగింపు సమయంలో ప్రదర్శిస్తారని డాక్టర్ మైథిలి తెలిపారు.

స్కూలుకి ఆలస్యంగా వచ్చారని రూ.1300 లేట్ ఫీజు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంక్రాంతి పండుగకు ఇంటికిపోయిన విద్యార్థులు.. పాఠశాల ప్రారంభమైన రెండ్రోజులకు వచ్చారని, కాబట్టి లేటుఫీజు రూ.1300 కట్టాలంటూ విద్యార్థులను దేవి నర్సింగ్ స్కూలు ప్రిన్సిపాల్ ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం డీఎం హెచ్ఓ సూపర్డెంట్ శ్రీవాణికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గం ముత్తంగిలో ఉన్న దేవి నర్సింగ్ కళాశాల విద్యార్థులు సంక్రాంతి సెలవులు ఇంటికి వెళ్లి తిరిగి రెండు రోజులు లేటుగా వచ్చారన్నారు. హాస్టల్‌కి లేటుగా వచ్చారని లేట్ ఫీజ్ కట్టాలనీ ఒక్కో విద్యార్థి దగ్గర ప్రిన్సిపాల్ రూ.1300 వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సదరు ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకొని కళాశాల గుర్తింపు రద్దు చేయాలన్నారు. నాయకులు సాయి, రమేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

హెరిటేజ్ ఫెస్ట్ సెమీ ఫైనల్స్‌లో బొల్లారం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

అక్షయపాత్ర ఫౌండేషన్, హరేకృష్ణ మూమెంట్ సంయుక్తంగా పాఠశాల విద్యార్థులకు హెరిటేజ్ ఫెస్ట్ పేరుతో నిర్వహించిన కళ సాంస్కృతిక పోటీల సెమీఫైనల్స్‌లో బొల్లారం ఉన్నత పాఠశాల విద్యార్థులు 11 మంది పాల్గొని ప్రశంసాపత్రాలు పొందినట్టు గైడ్, ఉపాధ్యాయుడు అడ్డాడ శ్రీనివాసరావు తెలిపారు. బంజారాహిల్స్‌లోని గోల్డెన్ టెంపుల్ ఆవరణలో నిర్వహించిన వంటల తయారీ, పుష్పాలంకరణ, రంగోలి పోటీలలో బిజయ్, సృష్టి జైస్వాల్, నభీ, ప్రియాంక ,కుష్బు, విజయలక్ష్మి, శిరీష, వజ్రం, అల్కా కుమారి, వెంకట్ రావులు ప్రతిభ కనబరిచారు. ఈనెల 30న నిర్వహించే ఫైనల్ పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు. వారిని ప్రధానోపాధ్యా యులు మంగీలాల్, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

మన ఊరి-మనబడి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

మెదక్ జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని మెదక్ జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కూచన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న మన ఊరు-మనబడి పనులకు సంబంధించి సంపు నిర్మాణం అసంపూర్తి పనులను, మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రమేష్ మాట్లాడుతూ కూచన్ పల్లి పదవ తరగతి విద్యార్థులను వారికి జరుగుతున్న ప్రత్యేక తరగతుల సిలబస్ పూర్తి చేయాలని సూచించారు. పదవ తరగతిలో మంచి ఫలితాలు సాదించాలని, రాబోయే 50 రోజులు బాగా కష్ట అని ఇంటి వద్ద టీవీలు, మొబైల్‌కు దూరంగా ఉండాలన్నారు. సాయంత్రం పదో తరగతి విద్యార్థు లకు అల్పాహారం అందజేయాలని తెలిపారు. ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బూర్ల లింగం, పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, వనజాక్షి, ఎల్.మల్లారెడ్డి, సుధాకర్, శ్రీనివాస్, స్టెల్లా, ప్రభు, చంద్ర కాంత్, జయలక్ష్మి, ఎల్లం, భద్రయ్య, మాధవి, లక్ష్మి కాంతం, హరిత, రఘు బాబు, రామన్ జాన్, దేవుల, నసీర్, స్వప్న ఉన్నారు.

ఫిట్నెస్ కోసం ఓపెన్ జిమ్‌లు



నవతెలంగాణ-పటాన్‌చెరు

జీహెచ్‌ఎంసి పరిధిలోని ప్రజలకు ఆహ్లాదంతో పాటు ఫిట్నె స్ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేసిందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నా రు. శుక్రవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్, ఆల్విన్ కాలనీలో రూ.35 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లను స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్ లతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ఆహ్లాదక రమైన వాతావరణం, బహిరంగ ప్రదేశాల్లో పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా వీటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధ్వానంగా రోడ్లు



నవతెలంగాణ-జహీరాబాద్

బీఆర్ఎస్ ప్రభుత్వంలో రోడ్లన్నీ అధ్వానంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని టీపీసీసీ నాయకులు వై.నరోత్తం అన్నారు. జాతీయ రహదారి నుంచి కోహిర్ మండలం వెంకటాపూర్, పోతిరెడ్డిపల్లి గ్రామాలకు వెళ్లే రోడ్డును శుక్రవారం ఆయన పరిశీలించారు. దెబ్బతిన్న ఈ రోడ్లగుండా వెళ్లాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలు తొందరగా దెబ్బతినడంతో ఆర్థికంగానూ ఇబ్బంది పడుతున్నారన్నారు. వాహనాలు నడిపే వారు పెద్ద వారు అయితే పలు రకాల అనారోగ్యాలకు (మెడ,నడుము,వెన్నుముక) గురవుతున్నారన్నారు. ఈ ప్రభుత్వాలు పాలనలో గొప్పలు చెప్పడమే కానీ చేసింది ఏమి లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. దెబ్బతిన్న రోడ్లను బాగు చేయాలని డిమాండ్ చేశారు.



దుర్గా మాతను దర్శించుకున్న రాజనర్సింహ

నవతెలంగాణ-మునిపల్లి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ మునిపల్లి మండలంలోని చిన్నచెల్మెడ గ్రామంలో జరుగుతున్న దుర్గాభవాని జాతర ఉత్సవాలలో పాల్గొని పూజలు చేశారు. ఆయన వెంట మండల పరిషత్ మాజీ అధ్యక్షులు రాజేశ్వరరావు, రామ్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుధాకర్‌రెడ్డి, నరసింహ గౌడ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు రుద్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం

నవతెలంగాణ-అమీన్‌పూర్

క్రీడలను ప్రోత్సహించడంలో భాగంగా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని నర్రేగూడెంలో బీఆర్ఎస్ నాయకులు చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎంఆర్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, ఎంపీపీ ఈర్ల దేవానందం, జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, స్థానిక బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, లింగంగౌడ్, వడ్ల కాలప్ప, ఈర్ల శ్రీకాంత్, సర్పంచ్ మల్లేష్, రవి, లక్ష్మణ్, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.



అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-జహీరాబాద్

అన్ని వర్గాల సంక్షేమానికి తమ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. జహీరాబాద్ పట్టణంలో లింగత్ సమాజం స్మశానవాటిక ప్రహరీ గోడ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. జహీరా బాద్ పట్టణంలోని అన్ని వర్గాల వారికి సమాన దృక్పథంతో నిధులు కేటాయించడంతోపాటు వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. రూ.30 లక్షలతో శంకుస్థాపన చేశారు. ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి అవ్వకపోతే ఇంకా నిధులు కేటా యించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దీన్, మాజీ కౌన్సిలర్ రాములు నేత, అర్ సుభాష్, శివప్ప తదితరులు ఉన్నారు.



ఆర్టీసీకి సిబ్బందికి ఎమ్మెల్యే అభినందనలు

నవతెలంగాణ-నారాయణఖేడ్

ఖేడ్ ఆర్టీసీకి అధిక ఆదాయం తెచ్చినందుకు సిబ్బందిని ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆర్టీసీ సిబ్బంది కృషితోనే ఖేడ్ ఆర్టీసీకి అధిక ఆదాయం వచ్చిందన్నారు. డిపో మేనేజర్‌కి, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్‌కి మార్కెటింగ్ సెల్ ఇన్చార్జి పాండుకు, మెకానికల్ ఇంజనీర్ ధనంజయకి ఖేడ్ డిపో ఉద్యోగస్తులందరికీ అభినందనలు తెలిపారు. రీజినల్ మేనేజర్ సుదర్శన్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పారు. ప్రయాణికులను బస్సు దగ్గరుండి ఎక్కించిన బోర్గిశంకర్, సిర్గాపూర్ సాయిలు, డిపో మేనేజర్ సన్మానించారు. అనంతరం డిపోలో 300 మంది ఉద్యోగస్తులకు స్వీట్లు తినిపించారు. కాగా ఒక్కరోజు రూ.14లక్షలకు పైగా ఆదాయం రావడం గర్వకారణమన్నారు.



జాతీయ రహదారిపై పల్టికొట్టిన వాహనం.

- ముగ్గురికి తీవ్ర గాయాలు...

నవ తెలంగాణ-జోగిపేట

అందోలు మండల పరిధిలోని సంగుపేట వద్ద జాతీయ రహదారిపై వాహనం అదుపుతప్పి బోల్తా పడడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్ నుంచి ఒకే కుటుంబానికి చెందిన కుమ్మరి మాణయ్య కుమ్మరి సరస్వతి, కుమ్మరి చంద్రకాంత్‌లు స్కార్పియో వాహనంలో మెదక్ జిల్లా రేగోడులోని తన కూతురు ఇంటివద్ద జరుగుతున్న ఫంక్షన్‌కోసం బయల్దేరారు. మార్గ మధ్యలో సంగుపేట సమీపంలోని జాతీయ రహదారి వద్దకు రాగానే వాహనం ముందు టైర్లు బ్లాస్ట్ కావడంతో అదుపుతప్పి బోల్తా కొట్టింది. దీంతో వాహనంలోని కుమ్మరి సరస్వతి కాలు విరుగగా, ఆమె భర్త మాణయ్య కొడుకుకు చంద్రకాంత్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను వెంటనే సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పల్టికొట్టిన వాహనాన్ని క్రేన్ సహాయంతో రోడ్డుకు అడ్డుగా లేకుండా రోడ్డుకు ఓ వైపున ఉంచారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రెండోరోజూ కంటివెలుగు..











నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండలంలో శుక్రవారం రెండో రోజు కంటి వెలుగు పథకాన్ని జిల్లా కలెక్టర్ శరత్, జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డిలు వేరువేరుగా పరిశీలించారు. మండల పరిధిలోని నేరడిగుంట గ్రామంలో జిల్లా కలెక్టర్ శరత్ కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్న కేంద్రానికి వెళ్లి కంటి వెలుగు ప్రక్రియను అక్కడికి వెళ్లి పరిశీలించారు. 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఆహ్వాన పత్రం అందించారా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కేంద్రాల కు వారు ఖచ్చితంగా వచ్చేలా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. సిబ్బందిచే కంటి వెలుగు ఆహ్వాన పత్రాన్ని చదివించారు. మండల పరిధిలోని అక్సానిపల్లీ గ్రామంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి పరిశీలించారు. కేంద్రం నిర్వహణను ఆమె అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి స్పందన ఎలా ఉంది అని సిబ్బందిని అడిగారు. ఎవరికి ఇబ్బందులు కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనం కలెక్టర్ రాజర్షి, ఎంపీపీ జోగు బాలయ్య, ఎంపీడీవో సత్యనా రాయణ, తహసిల్దార్ వెంకటేశం, సర్పంచ్‌లు చందు లత మల్లప్ప, నరేందర్ రెడ్డి, లింగాగౌడ్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్య క్షులు కృష్ణగౌడ్, కార్యదర్శులు రమేష్ పాల్గొన్నారు.

వట్‌పల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శరత్ తెలిపారు. మండలంలోని గొర్రెకల్ గ్రామంలో రెండో విడతలో భాగంగా కొనసాగుతున్న కంటి వెలుగు కేంద్రాన్ని ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, కలెక్టర్ శరత్ శుక్రవారం సందర్శించి కంటి వెలుగు కొనసాగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం కొందరికి కంటి అద్దాలను అందజేశారు. కంటి వెలుగు కేంద్రాలకు ప్రభుత్వమే కుర్చీలను, టెంటును సమకూర్చడం జరిగిందన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు తీసుకురావాలన్నారు. అడిషనల్ కలెక్టర్, రాజర్షి తాసిల్దార్ రాధా, బాయ్ ఎంపీవో యూసుబ్, జెడ్పిటిసి పత్రి అపర్ణ శ్రీకాంత్, ఎంపీపీ పత్రి కృష్ణ వేణి నర్సింలు, వైస్ ఎంపీపీ నాగరాణి బసరాజ్, వరం చైర్మన్ వీరారెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అశోక్ గౌడ్, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు నర్సింలు సర్పంచులుకయ్యుమ్ తదితరులు పాల్గొన్నారు

అమీన్‌పూర్ : అంధత్వరహిత తెలంగాణ లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు పరీక్షా కేంద్రాలను ప్రవేశపెట్టారని.. దీన్ని ప్రజలు సద్వినియం చేసుకోవాలని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి కోరారు. కంటి వెలుగు రెండో రోజైన శుక్రవారం మున్సిపల్ కార్యాలయం, 13వ వార్డు పరిధిలోని మల్లారెడ్డి కాలనీలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు పరీక్ష కేంద్రాలను పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభు త్వం సూచించిన విధంగా అన్ని వార్డుల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నా మని, గేటెడ్ కమ్యూనిటీలు, నూతన కాలనీల్లో పరీక్షా కేంద్రాలు కావాలనుకుంటే మున్సిపల్ కార్యాలయంలో సంప్రది ంచాలని కోరారు. ప్రజల నుండి అద్భుతమైన స్పందన లభిస్తోందన్నారు. ప్రతి కేంద్రంలో రోజుకి 300 మందికి పరీక్షలు నిర్వహిస్తు న్నారన్నారు. అనంతరం మున్సిపల్ పరి ధిలో నూతనంగా నిర్మిస్తున్న సమీకృత వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లు ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ సుజాత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : మండలంలో ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు ప్రోగ్రాంను అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ రాజర్షి షా సూచించారు. న్యాల్‌కల్ గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. అన్ని శాఖల అధికారుల పనితీరుతోపాటు సెంటర్‌లో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు.అనంతరం న్యాల్‌కల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి.. విద్యార్థుల సంఖ్య ఎంత ఉంది.. పదో తరగతి ప్రత్యేక తరగతి ఎలా సాగుతున్నాయో విద్యార్థులను అడిగి తెల్సుకున్నారు.

రుక్మాపూర్, న్యాలకల్ గ్రామాల్లో కంటి వెలుగు ప్రోగ్రాంను సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి డిఎంహెచ్ఓ గాయత్రి దేవి పర్యవేక్షించారు. ప్రతీరోజు 300 తగ్గకుండా పరీక్షలు చేయాలని అధికారులకు, వైద్య సిబ్బందికి ఆదేశించారు. ఈ ప్రోగ్రాంను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి వెంట డిఎల్పిఓ రాఘవరావు, ఎంపీడీఓ వెంకట్ రెడ్డి, సర్పంచులు రుక్మాపూర్ స్వరూప నరసింహారెడ్డి, శివ శంకరయ్య స్వామి, వివిధ శాఖల అధికారులు మెడికల్ ఆఫీసర్ సుపెన్ చక్రవర్తి, శ్వేత ప్రియ, హర్షవర్ధన్ రెడ్డి, మొగులయ్య, సురేష్, కుమార్, కృష్ణ ప్రతాపరెడ్డి, గోపి కృష్ణ, గ్రామాల నాయకులు శివస్వామి, అంగన్వాడి ఆశా వర్కర్లు ఉన్నారు.

పీహెచ్‌సీలో అదనపు గదుల ప్రారంభం

నవతెలంగాణ-ఝరాసంగం

మండల కేంద్రంలోని పిహెచ్‌సి ఆవరణలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద రూ.50 లక్షలతో నిర్మించిన రెండు అదనపు గదులను శుక్రవారం అదనపు కలెక్టర్ రాజార్షి షా, ఇంచార్జ్ డిఎంఅండ్ హెచ్‌వో గాయత్రీ దేవి, ఎల్అండ్‌టి సంస్థ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలో మెటర్నిటీ వార్డును నిర్మించడం చాలా సంతోషకరమని, ప్రభుత్వ ఆసుపత్రిలల్లో సాధారణ ప్రసూతి డెలివరీల సంఖ్య పెంచే విధంగా ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఇటు జహీరాబాద్, ఇటు రాయికోడ్ మండలాల మధ్య ఉన్న 33 గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో ఇలాంటి ఆసుపత్రి నిర్మించడం ఇక్కడ ప్రజలు అదృష్టంగా భావించాలని, దీన్ని ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రసూతి సాధారణ డెలివరీలలో సంగారెడ్డిని ఆరోగ్య వంతమైన జిల్లాగా, ఆరోగ్య తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఆయన అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా 18 ఏండ్లు పైబడిన వారందరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జడ్పి సీఈఓ ఎల్లయ్య నిలోఫర్ ఆర్ఎంవో



మాజిద్,డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో శంకర్ రావు, ఎంవో రమ్య, ఎంపీడీవో సుజాత, సిహెచ్ఓ సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఏబీఎన్ బాలకృష్ణ, సంస్థ ప్రతినిధులు ఆర్.జి. రామచంద్రన్, వినీష్ కుమార్ పరాయా, రీజనల్ హెడ్ రాజేష్ విచారే తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి..

అదనపు గదుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ రాజార్షి షా కు ఒక ప్రత్యేక అంబులెన్స్ నుపిహెచ్‌సికి ప్రత్యేకంగా నియమించాలని ఝరాసంఘం వార్డు సభ్యులు ఆన్వర్ వినతిపత్రాన్నిఅందించారు. అందుకు కలెక్టర్ స్థానాకులంగా స్పందించి చర్యలు చేపడతామన్నారు.

కంటివెలుగు దేశానికే ఆదర్శం..

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చంటి రాహుల్ కిరణ్

నవతెలంగాణ-జోగిపేట

పేదలందరికీ ఉచితంగా కంటి పరీక్షలు చేసి.. కళ్లద్దాలను అందజేయడానికి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం నేడు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చంటి రాహుల్ కిరణ్ అన్నారు. శుక్రవారం జోగిపేట మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పేదల కంటి సమస్యను సమూలంగా పరిష్కరించడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలు, మండలాలు, పట్టణాలు, మున్సిపాల్టీలు, డివిజన్ల పరిధిలో కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నదన్నారు. నిపుణులైన వైద్యులతో కంటి పరీక్షలు నిర్వహించి, రిపోర్టుల ఆధారంగా కంటి అద్దాలను తక్షణమే అందించడంతోపాటు అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారన్నారు. 18 ఏండ్లు వయస్సున్న ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి ఆపరేషన్లకు ప్రజలు భయపడవద్దని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ జన్మదినం సందర్భంగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన గుర్తు చేశారు.జోగిపేట మున్సిపల్ చైర్మెన్ గూడెం మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, కమిషనర్ రవిబాబు, కౌన్సిలర్ దుర్గేష్, టిఆర్ఎస్ నాయకులు నాగరత్నం గౌడ్, వెంకటేశం, గాజుల అనిల్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ నిధులు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని 45 గ్రామ పంచాయతీలకు 5 కోట్ల 25 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని, వీటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులకు సూచించారు. శుక్రవారం పటాన్‌చెరులోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఎమ్మెల్యే అధ్యక్షతన ఉపాధి హామీ చట్టం నిధుల వినియోగంపై ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ద్వారా అందించే నిధులను ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి ఖర్చు చేయాలని కోరారు. ప్రధానంగా సీసీరోడ్ల నిర్మాణానికి నిధులు వెచ్చించాలని సూచించారు. దీంతోపాటు 9 నూతన గ్రామపంచాయతీల్లో పంచాయతీ భవనాల నిర్మాణ పనుల కోసం రూ.20 లక్షల చొప్పున ఒక కోటి లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఇంజనీరింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సర్వే నిర్వహిస్తుండగా తేనెటీగల దాడి

ఆర్ఐ, సర్వేయర్, సర్పంచ్ తనయుడి పరిస్థితి విషమం

పదిమందికి గాయాలు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంఘం మండలంలో గల బిడెకన్న గ్రామంలో శుక్రవారం సర్వే నంబర్ 42లో గల ప్రభుత్వ భూముల్లో సర్వే నిర్వహిస్తుండగా అ క్కడున్న వారిపై ఒక్కసారిగా తేనేటీగలు దాడి చేశాయి. ఇందులో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండగా.. పదిమందికి గాయాలయ్యాయి. కాగా బాధితుల్లో సర్వేయర్ లాల్‌సింగ్, ఆర్ఐ రామారావు, సర్పంచ్ తనయుడు సంజుల తోపాటు వీఆర్ఏలు విట్టల్ హకీమ్ గ్రామానికి చెందిన మల్లేష్, మల్లన్న, నరసన్న, రాములు, నజీర్‌లు ఉన్నారు. క్షతగాత్రులకు జహీరాబాద్ కమ్యూనిటీ వైద్యశాలలో ప్రత్యేక చికిత్సలు చేస్తున్నారు. ఈ విషయం తెల్సుకుని ఎమ్మెల్యే మాణిక్యరావు, ఆర్డిఓ రమేష్ బాబు, జహీరాబాద్ తాసిల్దార్ స్వామి, ఝరాసంగం తాసిల్దార్ శ్రీనివాస్‌లతో పాటు వివిధ సంఘాల నాయకులు బాధితులను పరామర్శించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రత్యేక వార్డులో కమ్యూనిటీ వైద్యశాల సుప్రింటెంట్ డాక్టర్ శేషు సారథ్యంలో వైద్య సిబ్బంది చికిత్సలు అందిస్తు న్నారు. కాగా సర్పంచ్ తనయుడు, ఆర్ఐ, సర్వేయర్ పరిస్థితి విషమంగా ఉండడంతో రెండు గంటల పాటు వారిని అబ్జర్వేషన్‌లో పెట్టారు. చికిత్సకు సహకరించకపోతే ఉన్నత వైద్యశాలకు పంపిస్తామని డాక్టర్ తెలిపారు.

కాగా ఈ ఘటనకు సంబంధించి వీఆర్ఏలు విట్టల్, హకీమ్‌తో ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వే పూర్తయిన అనంతరం మధ్యాహ్నం భోజనం చేద్దామని సిద్ధమవుతున్న సమయంలో ఒకేసారి తేనెటీగల గుంపు దాడి చేసిందని వీఆర్ఏలు విట్టల్ హకీంలు తెలిపారు. అక్కడే ఉన్న చెత్తాచెదారానికి నిప్పు పెట్టడంతో తాము బతికి బయటపడగలిగినామని వివరించారు. ప్రభుత్వ విధులు నిర్వహిస్తూ తేనెటీగల దాడి గురైన సిబ్బందికి ప్రజాప్రతినిధులకు చికిత్స నిమిత్తం ఎంత ఖర్చైనా పర్వాలేదు. వారికి మెరుగైన చికిత్సలు అందించాలని వైద్య సిబ్బందికి ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్

అంబేద్కర్, పూలే వంటి మహనీయుల ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని, రాజ్యాంగ రక్షణ అనేది ప్రజలందరి బాధ్యత అని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి శు అన్నారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) -2023 మహనీయుల క్యాలెండర్‌ను జిల్లా పరిషత్ ఛాంబర్‌లో శుక్రవారం ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహనీయుల ఆశయాలు, లక్ష్యాలు ప్రతిబింబించే విధంగా మహనీయుల ఫోటోలు, నినాదాలతో క్యాలెండర్ తీసుకురావడం అభినందనీయమన్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు దాటినా సమాజంలోని వివక్ష, అసమానతలు తొలగిపోలేదన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. ముఖ్యంగా మహిళలు ఉన్నత పదవులలో ఉండడానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం మంచి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదన్నారు. కేవీపీఎస్ రాష్ట్ర కమిటి సభ్యులు కోటారి నర్సింలు మాట్లాడుతూ.. మహనీయులు అంబేద్కర్, పూలే, కారల్ మార్క్స్, పెరియార్, నారాయణగురు, సాహు మహారాజ్, నెల్సన్ మండేలా ప్రజల కోసమే జీవితాంతం



నిస్వార్థంగా సేవ చేసిన రిటైర్డ్ ఐఎఎస్ అధికారులు ఎస్ఆర్ శంకరన్,కృష్ణన్ చిత్రపటాలు నినాదాలతో కెవిపిఎస్ క్యాలెండర్ తీసుకురావడం జరిగిందన్నారు. మానీయుల ఆశయ సాధనకు నిరంతరం కేవీపీఎస్ కృషి చేస్తున్నదన్నారు. సీఐటీయూ జిల్లా నాయకులు యస్,చిరంజీవి, సామాజిక ఉద్యమ నాయకులు గాజుల పాడ్, సంతోష్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం తాలుక అధ్యక్షులు బి, కన్షీరాం,అంబేద్కర్ ఫౌండేషన్ నిర్వహికులు సంజీవ్ కుమార్, టి.రాజ్ కుమార్, దేవదాసు, కేవీపీఎస్ జిల్లా నాయకులు నర్సాపూర్ శంకర్, ప్రశాంత్, రమేష్, జైపాల్, అంత్వార్ సర్పంచ్ సాల్మన్, నాగల్‌గిద్ద మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పండరి, పండరి యాదవులు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ కూరగాయల సాగుతో అధిక లాభాలు



నవతెలంగాణ-జహీరాబాద్

సేంద్రియ కూరగాయల సాగుతో రైతులు అధిక దిగుబడిని సాధించవచ్చని కే.వీ.కే శాస్త్రవేత్త హేమలత అన్నారు. రంజోల్ రైతు వేదికలో పంట ఉత్పాదకాలకు విలువ జోడింపు మరియు సేంద్రియ కూరగాయల సాగుపై రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు హేమలత, స్నేహ శుక్రవారం అవగాహన కల్పించారు. రైతులు తాము పండించిన అల్లం, ఎల్లిగడ్డ నేరుగ మార్కెట్ చేయకుండ పెస్ట్ చేసి, అలాగె అలుగడ్డ చిప్స్, ఫింగర్ చిప్స్, అలుచిప్సు, మొక్క జొన్నపేలాలు, ఫ్లేక్స్ మార్కెట్‌లో సరైన ధర లేనప్పుడు అరటి చిప్స్ కూడా చేసి లాభాలు పొందవచ్చన్నారు. ఎదిగే పిల్లలకు బయటి కాకుండా నువ్వులు, పల్లి, రాగి, జొన్న కొర్ర వంటి వాటితో మంచి రుచి కరమైన, పోషక విలువలు గల చిరుతిల్లు తిని పించాలని హేమలత తెలిపారు. పెరటి తోటలు పెంచుకొనే రైతులు రసాయనిక మందులు వాడకుండా సేంద్రియ పద్దతులు పాటించి సాగు చేయాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కువార్, చిన్న హైదరాబాద్ గ్రామ మహిళ రైతులు ఇంది రమ్మ, అనిశమ్మ, శారద, శిరీష, అంజమ్మ, గోపాల్ రెడ్డి, బస్వ రాజ్, అంజన్న, మాణిక్, పండరీ సందీప్ తదితరులు ఉన్నారు.

చర్చి ప్రారంభోత్సవంలో పాల్గొన్న తన్వీర్



నవతెలంగాణ-జహీరాబాద్

ఏసుప్రభు చూపిన అడుగుజాడల్లో నడిస్తే ఎవరికీ ఎక్కడ ఏ సమస్యలు కూడా రావని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ తన్వీర్ అన్నారు. జహీరాబాద్ పట్టణం వార్డ్ నెంబర్.1 శ్రీ మాణిక్ ప్రభు వీధిలో నూతనంగా వెలసిన సెవంత్ డే చర్చి ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శాంతి ప్రతీక అయిన యేసుప్రభు మందిర ప్రారంభంలో పాల్గొనడం తన అదృష్టమన్నారు. దేవుల్లంత ఒక్కటేనని పూజించే రూపాలే వేరన్నారు. వివిధ సంఘాలకు చెందిన పాస్టర్లు, సంఘ కాపరులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సందీప్, బరూర్, దత్తాత్రి ముదిరాజ్, వార్డ్ అధ్యక్షులు రమేష్, నాయకులు సురేష్, సునీల్, మల్లికార్జున్, ప్రశాంత్, అనిల్, అశోక్, శాంసన్, అబ్రహం సెవంత్ డే చర్చ్ బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులను పాటించాలి

నవతెలంగాణ-రాయికోడ్

రైతులు వ్యవసాయ యాజమాన్య పద్ధతులను పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి బి. నరసింహారావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాందాపూర్ గ్రామంలో యాసంగి సీజన్‌కు పంటలు నమోదు చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులు పండిస్తున్న శనగ, చెరుకు, కుసుమ, నువ్వులు ,మరియు మొక్కజొన్న పంటలను పరిశీలించారు. రైతులు పండిస్తున్న పంట సరళి యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు నూతన పద్ధతులను అవలంబించి పంటలు సాగు చేయాలని ఆయన సూచించారు.



మండల వ్యవసాయ అధికారి అవినాష్ వర్మ ,వ్యవసాయ విస్తరణ అధికారి శంకర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగును ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-కొల్చారం : కొల్చారం మండలం సీతారాం తండాలో కొనసాగుతున్న కంటి వెలుగు వైద్య శిబిరాన్ని శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 400 మందికి గాను దాదాపు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వైద్య సిబ్బంది మెడికల్ ఆఫీసర్లతో కలిసి పదిమంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాగే సిబ్బందికి అన్ని రకాల సౌకర్యాలు గ్రామపంచాయతీ తరపున ఏర్పాటు చేయాలని స్థానిక సర్పంచ్‌లను ఆదేశించారు. అదేవిధంగా వైద్య పరీక్షల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా మెరుగైన సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మలావత్ శ్రీనివాస్, ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఎంపీఓ కృష్ణవేణి, కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డైరెక్టర్ రమేష్ నాయక్, సిబ్బంది ఉన్నారు.



జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా సాయిరెడ్డిగారి సాయిచరణ్‌రెడ్డి



నవతెలంగాణ-చిలిపిచేడ్

జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా సాయిరెడ్డిగారి సాయిచరణ్‌రెడ్డి నియమితులయ్యారు. హైదరాబాదులోని ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్, సాయిచరణ్‌రెడ్డి నియమిస్తూ నియామకపత్రాన్ని అందజేశారు. ఈయన పదవీ కాలం ఒక సంవత్సరం పాటు కొనసాగుతుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలోనే సాయి చరణ్‌రెడ్డికి రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించడం పట్ల పలువురు అభినందించారు. ప్రజలకు సేవ చేయడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ప్రజలకు ఉన్న హక్కులపై న్యాయం సర్వీసు వంటిపాటి పైన అవగాహన కల్పిస్తామని తెలిపారు.

23న రౌండ్ టేబుల్ సమావేశం

ఎంఆర్‌పీఎస్ నాయకులు మాసాయిపేట యాదగిరి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

అనాథల విషయంలో ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష వ్యవహారంపై ఈ నెల 23వ తేదిన మెదక్‌లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు మాసాయిపేట యాదగిరి పేర్కొన్నారు. శుక్రవారం తూప్రాన్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ అనాథల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్షంగా వ్యవహరిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అనాథల పిల్లలకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామని హమీ ఇచ్చి ప్రస్తుతం విస్మరిస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అనాదల హక్కులను నెరవేర్చే విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనాద బాలల హక్కుల పరిరక్షణ కోసం మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెట్లపల్లి యాదగిరి, సర్గల పరుశరాములు, పోడేటి శేఖర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఈడి లైట్లు అందజేత



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని బొజ్జ తండా వాసులకు శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తన సొంత నిధుల నుంచి రూ.50 వేల విలువచేసే 30 ఎల్ఈడి లైట్లను శుక్రవారం అందజేశారు. అదేవిధంగా తండాకు చెందిన గూగుల్ సర్వాన్‌కు చెందిన పూరిగుడిసే ప్రమాదవశత్తు తగలబడటంతో రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. తండాలోని యువకులకు వాలీబాల్ కిట్టు అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు నాయక్, ఎంపీటీసీ లక్ష్మీ లక్ష్మణ్ నాయక్, సికింద్లాపూర్ సర్పంచ్ సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-పాపన్నపేట

మండల కేంద్రమైన పాపన్నపేటలో చేనేత సహకార సంఘ భవనం వద్ద పద్మశాలీ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు మ్యాకల జయరాములు ఆధ్వర్యంలో 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపన్నపేట మండల వ్యాప్తంగా పద్మశాలీలు ఐక్యంగా ఉండాలని సూచించారు. ఎలాంటి జీవనోపాధి లేని చేనేతలకు ప్రభుత్వం చేనేత బంధు మంజూరు చేయాలన్నారు. బట్టల వ్యాపారం చేసుకునేందుకు మోటార్ సైకిల్స్ అందజేయాలని కోరారు. సీఎం కేసీఆర్ అన్ని బీసీ కులాలను ఆదుకుంటున్న మాదిరిగానే తమ చేనేత కార్మికులకు నూతన పింఛన్లు, లోన్లు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లందేశీ శ్రీనివాస్, పద్మశాలీలు పడిగే కృష్ణ, పోలశ్రీనివాస్, తూర్పు రమేష్, కొడపాక శివశంకర్, వల్లందేశీ శివకుమార్, బీకొండ కిరణ్, బద్దపురం సంగమేశ్వర్, యాదగిరి, అరవింద్, మధునాల లక్ష్మణ్, కొడపాక దుర్గేష్, పల్లె లక్ష్మణ్, పల్లె రాజు, పల్లె రామచందర్, కొడపాక ఉమామహేశ్వర్, చంద్ర మోహన్, మల్లేశం, రామకృష్ణ, మధునాల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన రామవ్వకు ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి శుక్రవారం రూ.50 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రులలో శస్త్ర చికిత్సలు చేసుకున్న వారికి ప్రభుత్వం ఆదుకుంటోందన్నారు. కార్యక్రమంలో కల్వకుంట పీఏసీఎస్ చైర్మన్ అందే కొండల్ రెడ్డి, రామాయంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ వై.వెంకటేశం, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ సంపత్, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చలిమేటి నాగరాజు, రంజిత్ గౌడ్, టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మావురం రాజు, సంగుస్వామి, అబ్దుల్ పాషా, మల్లేశం, లక్ష్మణ్, ఎల్.రాములు తదితరులు పాల్గొన్నారు

కంటి వెలుగును సందర్శించిన జిల్లా అధికారి



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం రామ వరం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి సరోజ శుక్రవారం సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి వెలుగు కార్య క్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగిం చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, హెచ్ ఈ వెంకటలక్ష్మి, వైద్యురాలు గౌతమి, ఏఎన్ఎం జ్యోతిరాణి, పంచాయతీ కార్యదర్శి అనూష, ఎంపీఓ, ఆశాలు పాల్గొన్నారు.

పశు గర్భకోశ వ్యాధుల నివారణ చికిత్స శిబిరం



నవతెలంగాణ-రామాయంపేట

మండల పరిధిలోని శివాయిపల్లి గ్రామంలో పశువులకు గర్భకోశ వ్యాధుల నివారణ చికిత్స శిబిరాన్ని శుక్రవారం గ్రామ సర్పంచ్ మల్లేశం, ఉపసర్పంచ్ నాగరాజ్, పశువైద్యాధికారి పి. శ్రీనివాస్‌లు ప్రారంభించారు. అనంతరం పశు వైద్యాధికారి మాట్లాడుతూ గ్రామంలోని పశువులకు చూడు నిర్ధారణ. గర్భకోశ వ్యాధుల నివారణ చికిత్సలు చేశామన్నారు. మేలు జాతి దూడలు పుట్టాలంటే కృత్రిమ గర్భాధారణ చేయించడం మంచిదని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాజు, గోపామిత్రులు యాదగిరి, స్వామి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్‌లో పెట్రేగిపోతున్న మట్టి మాఫియా



- ఉదాసీనంగా వ్యవహరిస్తున్న అధికారులు
- అటవీ భూముల నుంచి టిప్పర్ల అక్రమ మట్టి తరలింపు
- రాత్రి వేళల్లో వంద ట్రిప్పుల మట్టి రవాణా
- పరిశ్రమల సాకుతో చెలరేగుతున్న మట్టి దందా

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

పరిశ్రమల నిర్మాణం సాకుతో అక్రమంగా మట్టి దందా మూడు పూలు ఆరుకాయలుగా కొనసాగుతుంది. అక్రమ మట్టి వ్యాపారులకు అసైన్డ్ చేయబడిన వ్యవసాయ భూముల నుంచి పెద్ద ఎత్తున మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. మండలంలో ఇంత పెద్ద ఎత్తున మట్టి దందా కొనసాగుతున్నా కనీసం వాహనాలను సీజ్ చేసిన దాఖలాలు లేకుండా పోయాయంటే అధికారులు ఎంత ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. అసైన్డ్ చేయబడిన ప్రభుత్వ భూమిని వ్యవసాయం కోసం ప్రభుత్వం రైతులకు ఇస్తే ఆ భూమిని నిబంధనలకు విరుద్ధంగా మట్టిని అమ్ముకుంటున్నారు. ఇదంతా ఎక్కడో కాదు స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలోని మనోహరాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది.



నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు

మనోహరాబాద్ మండలం కొండాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం సుమారు రెండు వందల ఎకరాలలో టీఎస్ఐఐసీ ద్వార పరిశ్రమలను ఏర్పాటు చేస్తుంది. కాగా పరిశ్రమలకు మట్టి అవసరముంటే ప్రభుత్వ నియమ నిభందనల ప్రకారం మైనింగ్ శాఖ నుంచి అనుమతులను పొంది మట్టిని తరలించాల్సి ఉంటుంది. కానీ దానికి విరుద్ధంగా పరిశ్రమల యజమానులను తప్పుదారి పట్టించి అక్రమ మార్గంలో మట్టిని తరలిస్తామంటూ కొందరు అక్రమ వ్యాపారులు ఒక ముఠా గా ఏర్పడి రాత్రి వేళల్లో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. మడలంలోని రంగాయిపల్లి, కనాయిపల్లి గ్రామాల రైతులకు చెందిన ప్రభుత్వ భూములను, ప్రభుత్వం ద్వార అసైన్డ్ చేయబడిన ప్రభుత్వ భూములను ఎంచుకుని రైతులకు అరకొర డబ్బులను ముట్టచెప్పి పెద్ద ఎత్తున మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. మట్టిని పరిమితికి మించి విద్యుత్ స్థంబాలను మించి లోతుగా మట్టిని త్వకాలు చేపడుతున్నారు. అయినా అటు మైనింగ్ శాఖ కూడా పట్టించుకున్న పాపాన పోవడంలేదు. రంగాయిపల్లి శివారులో పెద్ద ఎత్తున అటవీ ప్రాంతం ఉంది. అయినా అక్రమ మట్టి వ్యాపారులు అటవీ భూముల నుంచి టిప్పర్లను తరలిస్తుండడంతో పెద్ద ఎత్తున వృక్షాలు నేలకొరుగుతున్నాయి. అటవీ ప్రాంతం నుంచే రోడ్డును ఏర్పాటు చేసుకున్నా అటవీ అధికారులు సైతం పట్టించుకోలేకపోతున్నారు.

తూతూ మంత్రంగా జరిమానాలు

రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండాల్సిన ముఖ్యమంత్రి నియోజక వర్గంలో ఇంత అక్రమ మట్టి వ్యాపారం జరుగుతున్నా కనీసం రెవెన్యూ అధికారులు కానీ, పోలీసులు అధికారులు కానీ పట్టించుకున్న పాపాన పోవడంలేదు. గతంలో



ఎప్పుడో అరకొరగా ఒకటి లేదా రెండు మట్టి టిప్పర్లను పట్టుకుని నామమాత్రంగా జరిమానాలు వేసి చేతులు దులిపేసుకుంటున్నారు. రాత్రి అయితే చాలు అక్రమ మట్టి టిప్పర్లను నడుపుతుండడంతో అక్కడ ఒక మిని ఇండస్ట్రీని తలపిస్తుంది. ప్రతి రోజు అక్రమంగా పదుల సంఖ్యలో టిప్పర్లను ఏర్పాటు చేసి హిటాచిల ద్వార మట్టిని తరలిస్తున్నా అధికారులు చూసీచూడనట్టు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. అక్రమ మట్టి రవాణపై అధికారులకు సమాచారం అందిస్తున్నప్పటికి ఎవరు స్పందించకపోవడంతో అక్రమ మట్టి వ్యాపారులకు స్వేచ్ఛ దొరుకుతుంది. దాంతో తమకు ఎవరూ అడ్డులేరనే ధీమాతో మరింత విచ్చలవిడిగా మట్టి వ్యాపారాన్ని కొనసాగిస్తూ అధికారులకు సవాల్ విసురుతున్నారు. అక్రమ మట్టి వ్యాపారులకు వ్యాపారానికి చెరువులు, కుంటలు సైతం వదలకుండా మట్టిని నింపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ వ్యాపారంపై నిఘా ఉంచి కొండాపూర్ శివారులోనే ఒక అవుట్ పోస్టును ఏర్పాటు చేసి మట్టి వ్యాపారాన్ని అడ్డుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. గతంలో టీఎస్ఐఐసి (ఐలా) అధికారులు మట్టిని తరలించకుండా చుట్టూ కందకాలను కూడా తవ్వకాలు చేశారు. అయినా అక్రమ మట్టి వ్యాపారులు అడ్డూ అదుపు లేకుండా మట్టి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. టీఎస్ఐఐసీ(ఐలా) అధికారులు కూడా చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారు.

నూతన కలెక్టరేట్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- కలెక్టర్ ఎస్.హరీష్

నవతెలంగాణ-మెదక్ రూరల్



నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండడం పట్ల జిల్లా కలెక్టర్ ఎస్.హరీష్ ఏజెన్సీ నిర్వాహకులు, ఆర్ అండ్ బి అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ నిర్మాణ పనుల ప్రగతిని ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, డి.ఎఫ్.ఓ.తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో కలెక్టరేట్ నిర్మాణాలు పూర్తయి ప్రారంభమవుతున్నా, ఎక్కడా లేని విధంగా జిల్లాలో నిర్మాణ పనులు నత్తనడకన ఇంకా కొనసాగుతుండడం పట్ల తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేస్తూ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. కలెక్టరేట్ అంతా కలియతిరిగి ఇంకా అక్కడక్కడ అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని, వాటర్ సంప్‌కు వెంటనే నీటి కనెక్షన్ ఇవ్వాల్సిందిగా మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. అంతర్గత సీసీ రోడ్లు నాణ్యతతో వేయాలని, ప్రహరీగోడ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలన్నారు. కలెక్టరేట్ ఆవరణ లో ఆహ్లాద వాతావరణం కనిపించేలా పచ్చదనం, చక్కటి నీడ కల్పించేలా మొక్కలు ఇప్పటి నుంచే నాటాల్సిందిగా జిల్లా అటవీ అధికారికి సూచించారు. కలెక్టర్ వెంట ఆర్ అండ్ బి ఈఈ శ్యామ్ సుందర్, డిప్యూటీ ఈఈ వెంకటేశం, ఏఈ రియాజ్, జిల్లా అటవీ అధికారి రవి ప్రసాద్, ఏజెన్సీ ప్రాజెక్ట్ మేనేజర్ రాజేష్, సిబ్బంది ఉన్నారు.

కంటి వెలుగు బృహత్తర కార్యక్రమం

- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ హరీష్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



రాష్ట్ర ప్రజల సంక్షేమంతో పాటు అంధత్వ నివారణనే లక్ష్యంగా సీఎం కేసీఆర్ చేపడుతున్న కంటి వెలుగు బృహత్తర కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరీష్ పేర్కొన్నారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం తూప్రాన్ మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని కలెక్టర్ హరీష్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంధత్వ నివారణ కోసం చేపట్టిన కార్యక్రమంలో ఉచితంగా పరీక్షలు, అద్దాలు, మందులను ఇస్తారని తెలిపారు. సుమారు అరవై టీంలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రతి సెంటర్‌లో సుమారు 3,4 రోజులు ఉంటుందన్నారు. జనాభా ఎక్కువగా ఉన్న దగ్గర ఎక్కవ రోజులు కొనసాగుతుందని తెలిపారు. రాబోయే వంద రోజుల్లో ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వమిస్తామని, కంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసిలు , కౌన్సిలర్లు ప్రజలకు అవగాహన కల్పించి వారికి కంటి పరీక్షలు చేసుకునే విధంగా చూడాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్యాంప్రకాష్, డాక్టర్ ఆనంద్, మున్సిపల్ మేనేజర్ రఘువరణ్, నాయకులు మామిడ్ల కృష్ణ, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయాలి

- జిల్లా ఎస్పీ యం.రమణ కుమార్

నవతెలంగాణ-సంగారెడ్డి



సీసీ కెమెరాల ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ యం.రమణ కుమార్ పోలీసు అధికారులకు తెలియజేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో శుక్రవారం నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ యం. రమణ కుమార్, అదనపు ఎస్పీ టి.ఉషా విశ్వనాథ్‌లు పాల్గొని జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్ (అండర్ ఇన్వెస్టిగేషన్)లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ రమణకుమార్ మాట్లాడుతూ కేసుల దర్యాప్తులో వేగం పెంచి, దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కేసుల దర్యాప్తులో నేరస్థల ఫోటోగ్రఫీ చాలా కీలకమని, నేర సమాచారం అందిన వెంటనే నేరస్థలానికి చేరుకొని ఫోటోలు తీయించాలన్నారు. కేసు నమోదు మొదలుకొని చార్జ్ షీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశీలిస్తూ నాణ్యమైన దర్యాప్తును చేయాలన్నారు. నిందితులకు శిక్ష పడినప్పుడే తిరిగి అలాంటి తప్పులు చేయడానికి వెనకడుగు వేస్తారన్నారు. నేర నియంత్రణలో సీసీ కెమెరాల ఉపయోగాల గురించి ప్రజలకు వివరిస్తూ, స్వచ్ఛందంగా వారి గ్రామాలలో ప్రధాన కూడళ్లల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. నేరాల నియంత్రణతో పాటు దర్యాప్తు చేదనకు దోహదపడే సి.సి. కెమెరాల ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయాలన్నారు. హైవేలు, ప్రధాన కూడళ్లు, పార్కింగ్ ప్రాంతాలు, పెట్రోల్ బంక్‌లు, ధాబాలలో సీసీ కెమెరాల ను ఏర్పాటు చేసుకునెలా సంబంధిత యజమానులకు తెలియజేయాలన్నారు. ఎవరైనా సైబర్ మోసాలకు గురయితే వెంటనే 1930 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. సిబ్బంది తమ పోస్టింగ్ ప్రాంతంలోనే నివాసం ఉండాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డీఎస్పీలు రవీంద్రారెడ్డి, భీమ్ రెడ్డి, రఘు, బాలాజీ, సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

జాతర ఉత్సవాలకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు



నవతెలంగాణ-మెదక్ రూరల్ : మాఘ అమావాస్య సందర్భంగా శనివారం ఏడుపాయల వనదుర్గ భవాని జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని శుక్రవారం తన చాంబర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎడపాయల అమ్మవారి ప్రాంగణ మొత్తం సీసీటీవీ కెమెరాల పర్యవేక్షయణలో ఉంటుందన్నారు. అమ్మ వారి దర్శనానికి వచ్చే భక్తులు సంతోషంగా గడపాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. భక్తులు పోలీసు వారి సూచనలు సలహాలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో అమ్మవారి దర్శనం తదితర కార్యక్రమాలు ముగించుకుని వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ డా.బాలస్వామి, మెదక్ డీఎస్పీ సైదులు, మెదక్ రూరల్ సీఐ విజయ్, పాపన్నపేట ఎస్.ఐ విజయ్ నారాయణ్, కొల్చారం ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల్లో నీటి సమస్య లేకుండా చూడాలి

- జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ సూచించారు. తూప్రాన్ మండలం ఘనపూర్, తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని అల్లాపూర్ గ్రామాల్లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో నీరు లేక ఇబ్బందులు పడుతున్నట్టు చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే పాఠశాలలో బోర్లను వేసుకోవడానికి జెడ్పీ నిధులను మంజూరు చేస్తూ ప్రొసిడింగ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ సర్పంచ్ పుష్ప నవీన్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ మంగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పరిహారం ప్రకటించిన తర్వాత భూ సర్వే చేయాలి

- టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్

నవతెలంగాణ-నర్సాపూర్



రీజినల్ రింగ్ రోడ్‌లో భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు పరిహారం ప్రకటించిన తర్వాతే భూ సర్వే చేయాలని టీపీసీసీ రాష్ట్ర నాయకులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ అన్నారు. శుక్రవారం రీజినల్ రింగ్ రోడ్‌లో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులతో కలిసి ఆర్డీవో కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి కేసి గ్రేస్ బాయికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ పరిహారం ప్రకటించకుండానే భూసర్వే చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. భూములను నమ్ముకుని జీవనం సాగిస్తున్న రైతులు రీజినల్ రింగ్ రోడ్‌లో భూములు పోతే వారేలా బతుకులు వెళ్లదీస్తారని ప్రశ్నించారు. అసలు ఈ రీజినల్ రింగ్ రోడ్డు ఎవరికోసం వేస్తున్నారని ప్రశ్నించారు. రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వాలని, లేకుంటే పరిహారం పెంచాలని ఆయన డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో రైతులు భూమా గౌడ్, నిరంజన్ గౌడ్, కృష్ణ గౌడ్, మాణిక్యం గౌడ్, సత్యనారాయణ, కురుమ రాజు, మల్లేశం, నాగభూషణం గౌడ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు,

జంతువుల పట్ల కరుణ చూపాలి

- అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్

నవతెలంగాణ మెదక్ రూరల్

భూమి మీద మానవులతో పాటు సహజీవనం చేస్తున్న జంతువుల పట్ల కరుణ చూపాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. జంతు సంక్షేమం కోసం ప్రభుత్వం జంతు హింస నివారణ చట్టం తీసుకొచ్చిందని, ఆ చట్టాన్ని ప్రతి పౌరుడు తప్పక పాటించాలని, లేనిచో శిక్షార్హులని ఆమె అన్నారు. శుక్రవారం తన ఛాంబర్ లో జంతు సంక్షేమం పై పశు సంవర్ధక శాఖ ముద్రించిన కరపత్రాన్ని ఆ శాఖాధికారి విజయశేఖర్ రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ మానవుల అవస రాలకనుగుణంగా అడవులు నరకడం, కొండలు, నదులు, సరస్సులు ఆక్రమించుకోవడం వల్ల కాలక్రమేణా జంతుజాలం అంతరించిపోవడానికి కారణభూతులవుతున్నారని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం వీటి రక్షణకు చట్టాలు చేస్తూ జంతు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ చట్ట ప్రకారం జంతువు లను, పక్షులను, నీటిలో జీవించే జలచరాలను హింసించిన హాని కలిగించిన చట్ట ప్రకారం జంతు సంక్షేమ బోర్డు శిక్షిస్తుందని అన్నారు. కాబట్టి ప్రతి పౌరుడు జంతు సంరక్షణకు పాటుపడాలని, వాటిపట్ల కరుణ చూపాలని, ఆహారం, త్రాగు నీరు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు వెంకటయ్య, మునిసిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్, మునిసిపల్ ఇంజనీర్ పాల్గొన్నారు.



స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ నిధులు విడుదల చేయాలి

- బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో రాస్తారోకో

నవతెలంగాణ-నర్సాపూర్

విద్యార్థుల ఆత్మబలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల చదువు కోసం ప్రభుత్వం నుంచి రావలసిన స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో, నర్సాపూర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా యువమోర్చ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేస్తూ, విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుందని ఆరోపించారు. వెంటనే పెండింగులో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ ,స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగయపల్లి గోపి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘసానీ సురేష్ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రమేష్ గౌడ్, బాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నారాయణ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు నరసింహారావు నాయక్, పట్టణ బీజేపీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, శివంపేట్ మండల అధ్యక్షులు నల్ల రవి గౌడ్, చిలిపిచేడ్ మండల అధ్యక్షులు దశరథ్, నర్సాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శులు బాదే బాలరాజు, కృష్ణ, నర్సాపూర్ బీజేవైఎం మండల అధ్యక్షులు పోతురాజు అనిల్, నర్సాపూర్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు జమునగల్ల కుమార్, నర్సాపూర్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు లక్ష్మయ్య బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు చాకలి ప్రవీణ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శులు, శ్యామ్ గౌడ్, కుమ్మరి సురేష్, గానుగు అనిల్, ఎస్సీ మోర్చా మండల ఉపాధ్యక్షులు కిష్టని చిన్న, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, నరేందర్, బీజేవైఎం మండల కార్యదర్శులు రాజేష్, లక్ష్మణ్, శేఖర్, బీజేపీ బూత్ అధ్యక్షులు శ్రీకాంత్, శ్రీశైలం, అరుణ్, బీజేవైఎం కాగజ్ మద్దూర్ బూత్ అధ్యక్షులు వేణు గౌడ్, బీజేవైఎం గొల్లపల్లి బూత్ అధ్యక్షులు చాకలి ఉదయ్, ప్రధాన కార్యదర్శి నర్సింలు, శ్రీనివాస్, చిన్న, బీజేపీ నాయకులు, బీజేవైఎం కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.





ఎమ్మార్పీ కంటే అదనంగా వసూలు చేస్తున్న మార్ట్ యాజమాన్యం

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండల కేంద్రంలో ఇటీవల పుట్టగొడుగుల్లా అనేక మార్ట్‌లు వెలిశాయి. ప్రజలు మార్ట్‌లలో సామగ్రి కొనుగోలు చేస్తే ఎమ్మార్పీలో డిస్కౌంట్ దొరుకుతుందని వాటిని ఆశ్రయిస్తున్నారు. మండల కేంద్రంలోని వినాయక మార్ట్‌లో గురువారం మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ తన అవసరం నిమిత్తం పాండ్స్ కోల్డ్ క్రీమ్ 35 ఎంఎల్‌ను కొనుగోలు చేశారు. దానిపై ఎమ్మార్పీ రూ.49 ఉండగా కంప్యూటర్ బిల్లు మాత్రం రూ.56 చేశారని, తిరిగి మార్ట్‌కు వెళ్లి అడగడంతో సవరణ చేసి రూ. 46 బిల్లు చేసి ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఎంతో మంది కస్టమర్లు వస్తువుల కొనుగోలు కోసం వస్తుంటారని, అందరూ ప్రతి వస్తువుపై ఎమ్మార్పీ ప్రకారం ఎంత ఉన్నదో చూడకపోవచ్చున్నారు. వివిధ రకాల పేర్లతో మార్టులు ప్రారంభించిన వ్యాపారులు ప్రజలను ఏ విధంగా మోసం చేస్తున్నారో దీన్ని బట్టి అర్థంచేసుకోవచ్చున్నారు. మార్ట్‌లలో కొనుగోలు చేసే కస్టమర్లు గమనించాలని కోరారు.

జాతీయస్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలో పాల్గొన్న నవీన్‌కు అభినందనలు

నవతెలంగాణ - సిద్దిపేట



ఉస్మానియా విశ్వవిద్యాలయం తరపున మంగళూరులో జరిగిన జాతీయ అంతర విశ్వవిద్యాలయ బాల్ బ్యాట్ మెంటన్ పోటీలలో పాల్గొన్న నవీన్‌ను ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థి నవీన్ ఎంపిక కావడం కళాశాలకే గర్వకారణం అన్నారు. అధ్యాపకులు విశ్వనాథం, డాక్టర్ పి. అయోధ్య రెడ్డి, డాక్టర్ ఏ. బాలచంద్రం, ఎస్. మహేందర్, పాండు , భరత్ , ఇతర అధ్యాపకులు నవీను అభినందించారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ -గజ్వేల్



నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించినట్లు గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ కూరాకుల సాయి తెలిపారు. శుక్రవారం ములుగు మండలం వంటిమామిడి లక్ష్మక్కపల్లి సమీపంలోని ఆర్‌వీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామం చెందిన చిలసారం నరసింహులుకు రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. ఈయన కొంతకాలంగా బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతున్నట్లు ఆయన చెప్పారు. పేదలను ఆదుకునేందుకు తన వంతు సహాయం అందిస్తున్నామని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ల కృషితో పేదలకు సాయం చేసే భాగ్యం కలిగిందని ఆయన అన్నారు. తనకున్న దానిలో కొంత దానం చేయడం మంచిదన్నారు.

ఈశ్రమ్ కార్డ్స్ పంపిణీ



నవతెలంగాణ-ములుగు

అన్నసాగర్ గ్రామం లో సర్పంచ్ సాదుల మైపాల్ రెడ్డి, సీఎస్‌సీ జహింగీర్, రాజిరెడ్డి, సెక్రటరీ సుమలత శుక్రవారం ఈశ్రమ్ కార్డ్స్ పంపిణీ చేశారు. అసంఘటితరంగ కార్మికులు ఈ కార్డును ఉపయోగించుకోవాలని సూచించారు.

మొక్కలు నాటి సంరక్షిద్దాం-కమిషనర్

నవతెలంగాణ-దుబ్బాక



మొక్కలు నాటి వాటిని సంరక్షిద్దామని మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి కోరారు. హరిత శుక్రవారంలో భాగంగా దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట 8వ వార్డులో పట్టణ ప్రకృతి వనాన్ని కమిషనర్ గణేష్ రెడ్డి పరిశీలించారు. దుబ్బాక మున్సిపల్ ప్రజలు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు.

తామర పురుగు నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చేర్యాల



మిర్చి పంటలో తామర పురుగు నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని జీవ క్రిమిసంహారక మందుల నియంత్రణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ అనిత, తోర్నాల శాస్త్రవేత్త విజయ్ రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని మిర్చి, మొక్కజొన్న, శనగ, పత్తి పంటలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవ రసాయనాలతో పిచికారి తో పాటు జిగురు పట్టలను కూడా అమర్చుకోవాలని తెలిపారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణ కోసం లింగాకర్షక బుట్టలను ఎకరాకు 15 వాడాలని,బీటీ ద్రావణం ఎకరాకు 400 గ్రాములు పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి.అఫ్రోజ్, రైతులు పాల్గొన్నారు.

కంటి ఇబ్బందుల నివారణకు కంటి వెలుగు పరీక్షలు



- దీఎంహెచ్ఓ డాక్టర్ కాశినాథ్

నవతెలంగాణ-తొగుట

ప్రజల కంటి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కంటి వెలుగు 2 పరీక్షలు నిర్వహిస్తోందని జిల్లా వైద్య అధికారి డాక్టర్ కాశినాథ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ప్రతిరోజూ ఎక్కువ మంది ప్రజలను పరీక్షలు నిర్వహించేలా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రతి గ్రామంలో కంటి వెలుగు శిబిరం ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ రాధకిషన్, ఎంపీడీఓ శ్రీధర్,క్యాంపు మెడికల్ ఆపిసర్ డాక్టర్ ప్రశాంత్,పంచాయతీ కార్యదర్శి శ్యామల,హెల్త్ సూపర్వైజర్ శ్యామల,ఆశా కార్యకర్తలు స్వేచ్ఛా, కవిత తదితరులు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన అక్కారం అనసూయ అనారోగ్యంతో మృతిచెందింది. శుక్రవారం బాధిత కుటుంబాన్ని మర్కుక్ ఎంపీపీ పాండుగౌడ్, జడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రం పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కర్రోళ్ల నర్సింలు, శ్రీగిరిపల్లి కృష్ణ, కర్రోళ్ల మల్లేష్ ,మొద్దు మల్లయ్య, మొద్దు మహేష్, మల్లేష్ ,బాలకృష్ణ ,సర్దాని మహేష్, శ్రీశైలం ,స్వామి ,పొచయ్య సాయిలు, తదితరులున్నారు.

ఉచిత పశువైద్య శిబిరం విజయవంతం



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేపూర్ మండలంలోని గొల్లపల్లి గ్రామంలో శుక్రవారం పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ సంయుక్తంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. 32 పశువులకు గర్భధారణ పరీక్షలు, 26 పశువులకు సాధారణ చికిత్సలు, 18 దూడలకు నట్టల నివారణ మందులు అందించారు. కార్యక్రమంలో గొల్లపల్లి సర్పంచ్ మమతాంజిరెడ్డి , మునిగడప వి ఏ స్వామి, ఓ ఎస్ మల్లికార్జున్ ,గోపాలమిత్ర సూపర్వైజర్ భాస్కర్ గౌడ్, గోపాలమిత్రలు గౌరయ్య,యాదగిరి, కనక స్వామి, మరియు గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సంకల్పం నెరవేర్చాలి

- సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవతెలంగాణ- గజ్వేల్

కంటి వెలుగు కార్యక్రమం సీఎం కేసీఆర్ సంకల్పమని, ఆయన సంకల్పం నెరవేర్చే దిశగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం అహ్మది పూర్ గ్రామంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్న భాగంలోనే కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకొచ్చారని ఆయన అన్నారు. మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమం తో ఎంతోమందికి కంటి వెలుగులు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. రెండో విడత కంటి



వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ప్రభుత్వం సూచించిందన్నారు. అధికారు లు చిత్తశుద్ధితో పనిచేసే ప్రతి కంటి వెలుగు శిబిరంలో కంటి సమస్యలతో వచ్చే వారికి పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన సూచించారు. మంచి కార్యక్రమాన్ని తలపెట్టినప్పుడు అందరు చేయూతని ఇవ్వాలని ఆయన కోరారు. రోజుకు ఎంత మంది వస్తున్నారు ఎంతమందికి అద్దాలు ఇస్తున్నారు అంటూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కంటి వెలుగు కార్యక్రమం రెండో రోజుకి ప్రజలను మంచి స్పందన వస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు కంటి వెలుగు కార్యక్రమానికి సహకరిస్తున్నారని మరింత ముందుకు కంటి వెలుగు వెళ్తుందని ఆయన చెప్పారు. గ్రామంలో కంటి సమస్యలు ఉన్న వారిని గుర్తించి స్థానికులు శిబిరానికి తీసుకొచ్చి వారికి పరీక్ష చేయించాలన్నారు. అప్పుడే ప్రతి ఒక్కరి బాధ్యత గుర్తించుకొని పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి కాశీనాథ్, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడే సింగరాయ జాతర



- దైవదర్శనానికి వేల సంఖ్యలో వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు
- ఈసారి అధికారికంగానే జాతర నిర్వాహణ

నవతెలంగాణ-కోహెడ

ప్రకృతి అందాల నడుమ సింగరాయ జాతర నేడు జరగనుంది. ఇక్కడి ప్రకృతికి పక్షులే కాకుండా ప్రజలు కూడా పరవసించిపోతాయి. ఆకు పచ్చని చెట్ల ఆకుల అందాల నడుమ ప్రతాపరుద్రుని సింగరాయ జాతర జరగనుంది. కోహెడ మండల కేంద్రానికి సమీపంలోని కూరెళ్ళ, తంగళ్ళపల్లి, గుండారెడ్డిపల్లి, బస్వాపూర్ గ్రామల శివారులో గల గుట్టల నడి బొడ్డుపై వెలసిన " శ్రీ ప్రతాపరుద్ర లక్ష్మి నరసింహా స్వామి జాతర " నేడు జరగనుంది. చుట్టూ ఎతైన గుట్టలు తిరోక్క చెట్లు ఆ మధ్యలో పక్షుల కిలకిల రావాల నడుమ మోయతుమ్మెద వాగు సెలయేరు పారుతూ గల గల సవ్వడుల గల గాజుల బండ అనే కోనేటిలో భక్తులు స్నానం అచరించి కొండపై వెలసిన నరసింహుని దర్శించుకోని భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. గుడి వద్దకు చేరుకోవాలంటే పెద్ద పెద్ద బండ రాళ్ళను దాటుకుంటూ సుమారు అరగంటకు పైగా కాలి నడుకన వెళ్ళాల్సిందే. చుట్టూ పెద్ద పెద్ద బండరాల్ల మధ్య గుహాలో కొలువైన ఆ దేవ దేవుడుని దర్శించుకోవాలంటే ఎంతటి వారైన తలవంచి వంగి లోపాలికి వెళ్ళి మొక్కులు చెల్లించుకోవాలి. జాతర మండలంలోని చుట్టూ నాలుగు గ్రామాలైన కూరెళ్ళ, తంగళ్ళపల్లి, గుండారెడ్డిపల్లి, బస్వాపూర్ గ్రామల శివారులలో కేవలం ఉదయం సుర్యోదయం నుండి సాయంత్రం సూర్యుడు అస్తమించే వరకు మాత్రమే జాతర జరుగుతుంది. చీకటి పడిందంటే చూద్దామంటే ఒక్క మనిషి కూడా కనిపించరు. చుట్టూ అత్యంత చెట్ల పొదలు, గుట్టలతో చిమ్మ చీకట్లు కమ్ముకుంటాయి. ఈ జాతర ప్రతి యేడు పుశ్య బహుళ అమావాస్య రోజున జరుగుతుంది. ఈ జాతరకు చుట్టూ వరంగల్, కరీంనగర్, మెదక్, సిరిసిల్ల తదితర జిల్లాల నుండే కాక హైదరాబాద్, ముంబాయ్, బీవండి, షోలాపూర్ నుండి భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుంటారు.



జాతర ప్రత్యేకత మోయతుమ్మెద వాగు

ఇక్కడ మోయతుమ్మెద వాగు తూర్పు నుండి పశ్చిమ వైపుకు పారుతుంది. వర్షకాలంలో కురిసిన వర్షపు నీరు గుట్టల పై నుండి రకరకాల చెట్ల వేళ్ళను తాకుతూ పారి వాగులో కలుస్తాయి. ఆ నీటిలో స్నానం ఆచారిస్తే సర్వ రోగాలు పోతాయని భక్తుల ప్రగాడ నమ్మకం జాతరకు వెళ్ళిన భక్తులు చిక్కుడు, వంకాయ, టమాట తదితర కూరగాయాలతో వంటలు చేసుకుని భోజనాలు చేయడం ఇక్కడి ప్రత్యేకత.

జాతరకు ఇంజనీర్ పేరు

కాకతీయుల కాలంలో ప్రతాపరుద్రుడు అనే రాజు సింగరాయుడు అనే ఇంజనీరును ప్రాజెక్టును నిర్మించాలని అక్కడికి పంపించగా ఆయన అక్కడనే ఉండిపోయాడు. ఎతైన కొండలు, పచ్చని చెట్లు, గలగల పారే సెలయేరును చూసి ఆకర్షితుడై అక్కడే రాతి గుహాలో లక్ష్మినరసింహస్వామిని ప్రతిష్టించాడని, జాతర మాత్రం అతడి పేరునే ప్రతాపరుద్ర సింగరాయ జాతరగా పిలువబడుతుందని పూర్వికులు చెబుతుంటారు.

జాతరకు ఆటోలు, ప్రైవేటు వాహనాల ద్వారా వెళ్ళె దారులు

జాతరకు వెళ్ళెందుకు సిద్దిపేట నుండి రావాలంటే శనిగరం గ్రామం వరకు బస్సు మార్గం ద్వారా వచ్చి అక్కడి నుండి ఆటోల ద్వారా సుమారు 8 కిలో మీటర్లు ప్రయాణం చేస్తే అక్కడికి చేరుకోవచ్చును. అలాగే కరీంనగర్ నుండి వచ్చే వారికి కోహెడ వరకు బస్సులో వచ్చి కూరెళ్ళ మీదుగా జాతర స్థలం వరకు ఆటోలో ప్రాయణించవచ్చు. వరంగల్, హుస్నాబాద్, సిద్దిపేట నుండి వచ్చే భక్తులు బస్వాపూర్ గ్రామం వరకు బస్సులో వచ్చి అక్కడి నుంచి కాలి నడుకన సుమారు 3 కిలో మీటర్లు నడిచి జాతరకు చేరుకోవచ్చును.

జాతర వివాదం

శ్రీ లక్ష్మి నరసింహాస్వామి జాతర జరిగే స్థల గర్భగుడి మా ఊరి సరిహద్దులో ఉంది అంటే మా ఊరిలో ఉందని కూరెళ్ళ, తంగళ్ళపల్లి గ్రామాల మధ్య వివాదం గత ఎనిమిది సంవత్సరాలుగా తలెత్తింది. దీంతో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పంచనామాలు, సర్వేలు చేసి పరిష్కరించేందుకు ప్రయత్నించినప్పటికి జాప్యంగానే మిగిలింది. దీంతో ఈ యేడు కూడ అధికారికంగానే సింగరాయ జాతరను నిర్వహిస్తున్నారు.

జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి

జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు.



నేటి నుంచి కూడవెల్లి జాతర



- ఐదు రోజులపాటు శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఉత్సవాలు

నవతెలంగాణ-దుబ్బాక

భక్తుల కొంగు బంగారం అతి ప్రాచీన శివ కేశవుల నిలయం, సాక్షాత్తు సీతా రామచంద్రులు ప్రతిష్ఠించిన శివ లింగం ,(మాండవ్య నది) కూడవెల్లి వాగు తీరాన వెలిసిన శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి క్షేత్రం. సిద్దిపేట జిల్లా దుబ్బాక పరిధిలోని అక్బర్ పేట భూంపల్లి మండలం రామేశ్వరం పల్లి గ్రామ పరిధిలోని కూడవెల్లి వాగు ఒడ్డున కొలువై ఉన్న రామలింగేశ్వర స్వామికి ప్రతి ఏటా మాఘ అమావాస్య నుండి ఐదురోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు కన్నుల పండువగా అంగరంగ వైభవంగా జాతర ఉత్సవాలు జరుగుతాయి. ఈ నెల 21 నుంచి 26వ తేదీ వరకు జరిగే జాతరకు కూడవెల్లి ఆలయ కమిటీ అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. ప్రతి ఏటా మాఘ అమావాస్య నుంచి జరిగే జాతరకు వేల సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారు.



జాతరకు అన్ని రకాల ఏర్పాట్లు భక్తులకు ప్రత్యేక, సర్వదర్శనాలకు సంబంధించిన క్యూలైన్లు, ప్రసాద వితరణ, మంచినీటి సౌకర్యం,భూంపల్లి పిహెచ్ సి ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కేంద్రం,మహిళలకు స్నానఘట్టాలు,మరుగుదొడ్లు, అంబులెన్స్, వంటి అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ పూజారి చంద్రం,ఈ ఓ విశ్వనాథ శర్మ ,ఆలయ వంశపారంపర్య అర్చకుడు సంకేత్ శర్మ తెలిపారు.భక్తులు విధిగా మాస్కులు ధరించి భౌతిక దూరాన్ని పాటిస్తూ రామలింగేశ్వరుని దర్శనం చేసుకోవాలని సూచించారు.

ఐదురోజుల పాటు జాతర

దుబ్బాక పరిధిలోని అక్బరుపేట భూంపల్లి మండలం రామేశ్వరంపల్లి గ్రామ శివార్లలో వెలసిన హరిహర క్షేత్రమైన కూడవెల్లి శ్రీ రామ లింగేశ్వరాలయంలో నేటి నుంచి ఐదు రోజులపాటు మాఘ అమావాస్య జాతర ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ చైర్మన్ పూజారి చంద్రం,అర్చకులు సాంకేత్ శర్మ శుక్రవారం తెలిపారు. 21న ఉదయం 5.15 నిమిషాల నుంచి మాండవ్య నది లో పుణ్య స్నానాలతో జాతర ప్రారంభమవుతుందన్నారు. సాయంత్రం 5 గంటలకు ప్రదోష కాల విశేష అభిషేకాలు, పుష్ప బిల్వార్చన, 7.15 నిమిషాలకు స్వామివారి పల్లకీ సేవ ఊరేగింపు నిర్వహిస్తారన్నారు.



వరిలో ఉధృతమవుతున్న కాండంతొలిచే పురుగు


నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో యాసంగిలో ఇప్పటివరకు 10,500 ఎకరాలలో వరి నాట్లు వేశారని మండల వ్యవసాయ అధికారి వి.గీత తెలిపారు. శుక్రవారం నంగునూరు మండలం లోని వివిధ గ్రామాల్లోమె క్షేత్ర స్థాయి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత వారం రోజులుగా కాండం తొలిచే పురుగు, రెక్కల పురుగులు, గుడ్ల సముదాయాలు గమనించడం జరిగిందన్నారు. గత రెండు సంవత్సరాలతో పోలిస్తే ఈ సంవత్సరం పిలక దశలో కాండం తొలిచే పురుగు ఉధృత ఎక్కువగా ఉందన్నారు. నివారణ చర్యలు పాటించినట్లయితే కొంతవరకు పురుగు ఉధృతను తగ్గించవచ్చాన్నారు. పిలక దశలో ఎకరాకు మూడు లింగాకర్షణ బుట్టలు పెట్టి అందులో ఎకరానికి 25-30 పురుగులు పడినప్పుడు తప్పనిసరిగా సస్యరక్షణ చేపట్టాలన్నారు.పిలక దశలో ఉన్న వరి పంటలో తప్పనిసరిగా ఎకరాకు కార్బో ఫ్యూరాన్ త్రీజీ గుళికలు 10 కిలోలు, కార్టాప్ హైడ్రోక్లోరైడ్ ఫోర్ జి గుళికలు 8 కిలోలు, క్లోరంత్రానిలిప్రోల్ 0.4 జి నాలుగు కిలోలు వెయ్యాలన్నారు.కొన్ని గ్రామాలలో ఇప్పటికే లార్వాదశలో వరి పంటను నష్టపరుస్తున్నట్లు గమనించడం జరిగిందిన్నారు. దీని నివారణకు క్వినాలపాస్ 2ఎంఎల్ ప్రొపినోపాస్, 2 ఎంఎల్ లేదాకార్టప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్పీ 2 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వరి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-అక్కన్నపేట



వరి పంటను కాపాడుకోవడం కోసం రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జనగామ వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత అన్నారు. శుక్రవారం జనగామ, గౌరవెల్లిలోని వరి పొలాలను ఆమె సందర్శించారు. వరి నాటు వేసిన పొలాల్లో కాండం తొలచు పురుగు , మోగి పురుగు విపరీతంగా పంటలను ఆవహించిందన్నారు. అలాగే ఆకుల కొనల పైన రెక్కల పురుగు చేరి నారు ఎదగకుండా చేస్తుందని తెలియజేశారు. ఈ పురుగు నుంచి ఉపశమనం పొందడానికి నాలుగు కిలోల క్లోరాం త్రినిప్రోల్ గుళికలు, 8 కిలోల కార్పస్ హైడ్రోక్లోరైడ్ 4%స్త్ర% గుళికలు, కోరాజైన్ 60 ఎంఎల్ ఒక ఎకరాకు వేసుకుంటే సరిపోతుందని సూచించారు.

వేదసాగుపై అవగాహన

వేద సాగు విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతు చీకట్ల సులోచన పొలాన్ని సందర్శించి వెద సాగు విధానంపై సూచనలు చేశారు. వేద సాగు వల్ల రైతులకు చాలా ఖర్చులు తగ్గుతాయని ఆమె అన్నారు. ఈసాగు వల్ల ఎకరానికి 10 నుంచి 12 కిలోల విత్తనాలు , 15 నుంచి 20 శాతం పంట రాబడి కూడా పెరుగుతుందని తెలియజేశారు. అంతేకాకుండా 15 రోజుల ముందుగానే పంట కోతకు వస్తుందని , దీనివల్ల రైతులకు కూలీల కొరత కూడా ఏర్పడదని ఏఈఓ శ్రీలత రైతులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీనివాస్, అరవింద్, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట కుమ్మర పైలెట్ ప్రాజెక్ట్ ఇన్‌చార్జిగా భూమయ్య

నవతెలంగాణ - సిద్దిపేట



కుమ్మర్ల కోసం నిర్మిస్తున్న పైలెట్ ప్రాజెక్ట్ ఇంఛార్జిగా నెల్లుట్ల విజయ్ ప్రజాపతిని, కో ఇంఛార్జి గా మూడపల్లి భూమయ్య ప్రజాపతిని ముఖ్య నాయకుల సమక్షంలో ఎన్నుకున్నామని సిద్దిపేట జిల్లా కుమ్మర సంఘం అధ్యక్షులు దరిపల్లి శ్రీను ప్రజాపతి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు కుమ్మర్ల అభివృద్ధి కోసం ముందు చూపుతో ఆలోచించి పట్టణంలో 2 ఎకరాల స్థలం కేటాయించారన్నారు. దానిలో కుమ్మర్లందరికి పైలెట్ ప్రాజెక్ట్ ద్వారా కుమ్మరి వృత్తి చేసుకొని ఆర్థికంగా ఎదగడానికి చర్యలు చేపట్టారని తెలిపారు. ఈ మధ్యనే ప్రాజెక్టు డీఎంఆర్ తయారు చేయడానికి ఉత్తరప్రదేశ్ నుంచి టెక్నికల్ ఆఫీసర్ విపిన్ కుమార్ వచ్చారని తెలిపారు. ప్రాజెక్టును మరింత అభివృద్ధి చేయడం కోసం, అందరికీ ఉపయోగపడడం కోసం ఇన్చార్జిని ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నార్లపురం తిరుపతి ప్రజాపతి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు తరిగొప్పుల రామ చంద్రం ప్రజాపతి, వృత్తి విభాగ అధ్యక్షులు కట్కూరి రవీందర్ ప్రజాపతి, జిల్లా యువజన విభాగం గౌరవ అధ్యక్షులు శాతరాషి రాజు ప్రజాపతి, జిల్లా యువజన విభాగ ఉపాధ్యక్షులు రాదారి కృష్ణ మూర్తి ప్రజాపతి, యువజన విభాగ కోశాధికారి కోలిపాక సంపత్ ప్రజాపతి, సిద్దిపేట నియోజక వర్గ కో ఇంఛార్జి శనిగరం మహేష్ ప్రజాపతి, సిద్దిపేట అర్బన్ మండల అధ్యక్షులు గోవిందారమ్ శ్రీశైలం ప్రజాపతి, చిన్న కోడూర్ మండల అధ్యక్షులు దరిపల్లి శ్రీను ప్రజాపతి, సిద్దిపేట పట్టణ అధ్యక్షులు రాములు ప్రజాపతి పాల్గొన్నారు.

కంటి వెలుగు కేంద్రాలను పరిశీలించిన కమిషనర్

నవతెలంగాణ-సిద్దిపేట



రెండో విడత కంటి వెలుగు జరుగుతున్న సెంటర్లను మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. 21వ వార్డు ఉర్దూ మీడియం పాఠశాల, 31 , 2, 24, 7వ వార్డులో కంటి వెలుగు సెంటర్లను ఆయన పరిశీలించారు. వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిలర్ నాయిని చంద్రం, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గీతా పారిశ్రామిక సహకార సంఘ కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-తొగుట



గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని ఎలక్షన్ ఆఫీసర్ రాజ శేఖర్ వర్మ తెలిపారు. శుక్రవారం మండలంలోని కాన్గల్ గ్రామంలో గీత పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు షెడ్యూలు విడుదల చేయగా ఒకే సెట్ నామినెషన్ వేశారని తెలిపారు. ఒకే సెట్ నామినేషన్ రావడంతో ఏకగ్రీవమైనట్లు ప్రకటించారు. సంఘం అధ్యక్షునిగా మరుపల్లి వెంకట్ రాజ గౌడ్, ఉపా అధ్యక్షునిగా ఐల్గొండ కిష్టాగౌడ్, కోశాధికారిగా వన్నెల శ్రీనివాస్ గౌడ్, డైరక్టర్లుగా మరుపల్లి పెద్ద అంజాగౌడ్, మరుపల్లి కిష్టాగౌడ్, కంచర్ల సంతోష్ గౌడ్, మరుపల్లి అంజా గౌడ్, మరు పల్లి రాజు గౌడ్, మరుపల్లి నాగారాజు గౌడ్ ఎన్నికైనట్లు తెలిపారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి



నవతెలంగాణ -గజ్వేల్

మూడేళ్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కా లర్‌షిప్‌లను వెంటనే చె ల్లించాలని కోరుతూ బీజేవైఎం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బకాయిలు రూ.5వేల 300 కోట్లు చెల్లించాలని బీజేవైఎం గజ్వేల్ పట్టణ, మండల అధ్యక్షులు ఆర్కె యాదవ్, మహేష్ చారి, మనోహర యాదవ్ డిమాండ్ చేశారు. జాతీయ రాజకీయాలకు పోయి దేశాన్ని వుద్ధరిస్తా అంటున్న సీఎం కెసిఆర్ పాలన లో తెలంగాణ ఇలా కేజీ టూ పీజీ ఉచిత విద్య అడ్రస్ లేకుండా పోయిందన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు నేమూరి ఆంజనేయులు గౌడ్, బిజెపి కో కన్వీనర్లు ఎల్కంటి సురేష్, బండారు మహేష్, బిజెపి గజ్వేల్ పట్టణ, మండల అధ్యక్షులు ఉప్పల మధుసూదన్, పంజల అశోక్ గౌడ్, బిజెపి పట్టణ మండల ప్రధాన కార్యదర్శులు పెద్యాల శ్రీనివాస్, వెంకట్ గౌడ్, బిజెపి గజ్వేల్ మండల ఉపాధ్యక్షుడు రమకాంత్, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి ఢిల్లీ నవీన్, బీజేవైఎం నాయకులు బెండ సతీష్, దాకాని అనిల్, ఆనంద్ గౌడ్, రోహిత్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

కూడవెల్లి జాతరకు పటిష్ట బందోబస్తు

- ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ డీసీపీ అడ్మిన్ ఎస్.మహేందర్

నవతెలంగాణ-దుబ్బాక



దుబ్బాక పరిధిలోని అక్బరుపేట భూంపల్లి మండలం రామేశ్వరంపల్లిలో గల కూడవెల్లి శ్రీ రామలింగేశ్వరాల యంలో నేటి నుంచి ఐదు రోజులపాటు జరిగే కూడవెల్లి మాఘమాస జాతరకు సంబంధించిన ఏర్పాట్లను సిద్దిపేట అడిషనల్ డీసీపీ అడ్మిన్ ఎస్.మహేందర్ శుక్రవారం పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు దర్శన క్యూలైన్లు, పార్కింగ్ ప్రదేశాలు, వాగు వద్ద ఏర్పాటు చేసిన స్నాన ఘట్టాలు, గజఈతగాళ్ల ఏర్పాటు, సీసీ కెమెరాల బిగింపు, ఆలయం వద్ద పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు వంటి వాటిపై దుబ్బాక సీఐ హరికృష్ణ, ఈవో విశ్వనాథ శర్మ ఆలయ చైర్మన్ పూజారి చంద్రంలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. సిద్దిపేట ఏసీపీ సిహెచ్.దేవారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి ఫణిందర్ ఉన్నారు.

పార్థిశ్వర ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞపూర్ లోని పవిత్ర పార్థిశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం మాస శివరాత్రిని పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పుట్టు లింగం పార్థిశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దాదాపు మూడు వందల మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న నాచారం దేవస్థానం డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ,సీనియర్ నాయకులు చేతి రెడ్డి లింగారెడ్డి మాట్లాడుతూ అన్నదానం మహా దానం అని మాస శివరాత్రి నాడు అన్నదానం చేస్తే పుణ్యం లభిస్తుందన్నారు. పవిత్ర క్షేత్రంలో అన్నదానం నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. ఎంతో మహిమాన్వితం గల పురాతన దేవాలయం ఈ ఆలయానికి ఒక ప్రత్యేకత ఉందని ప్రతి సంవత్సరం ఒక చింతాకు సైజు ఎత్తు కుట్టు లింగం పెరుగుతుందన్నారు. మల్లికార్జున స్వామి ఆలయం అంత పవిత్ర దేవాలయం ప్రజ్ఞాపూర్ పార్థిశ్వర స్వామి దేవాలయం అని కోరిన కోర్కెలు నెరవేర్చే కొంగుబంగారం పార్థిశ్వర స్వామి దేవాలయం అని అన్నారు .ఈకార్యక్రమంలో పురోహితులు విట్టల్ పంతులు, ప్రజ్ఞాపూర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సూర ఆంజనేయులు, చందా నాగభూషణం, ప్రొద్దుటూరు విశ్వనాథం, సాయిరెడ్డి, దొంతుల సత్యనారాయణ, తుమ్మ నరసింహులు, తుమ్మ శ్రీనివాస్, కాసం భాస్కర్,డాక్టర్ సత్యనారాయణ,మహిళలు చిన్నారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మహిమగల దేవుడు దత్తాత్రేయ స్వామి

- నేడు గుబ్బడి జాతర

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం పాలమాకుల గ్రామ సరిహద్దులో ఎకరం విస్తీర్ణంతో ఉన్న బండపై వేల సంవత్సరాల కిందట మునులు తపస్సు చేయడంతో ఈ బండను మునుల బండగా చెబుతారు. నిత్యం పూజలు చేసేందుకు మునులు ఆలయాన్ని నిర్మించి దత్రాత్రేయుని విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు తెలుస్తోంది. కాలక్రమేనా ఆలయం శిథిలావస్థకు చేరడంతో వందల సంవత్సరాల కిందట పాలమాకుల గ్రామానికి చెందిన చీకోటి వంశస్తులు పునరుద్ధరించారు. అప్పటి నుంచి ప్రతియేట మాఘ అమావాస్య రోజున ఆలయ ధర్మకర్తలు ఉదయాన్నే ఆలయాన్ని తెరిచి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి నైవేద్యం సమర్పించి జాతరను ప్రారంబిస్తారు. చీకటి పడగానే ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయాన్ని మూసివేస్తారు. తిరిగి స్వామి వారిని దర్శించుకోవాలంటే సంవత్సరం వరకు వేచి చూడాల్సిందే.

దత్రాత్రేయ ఆలయ ప్రత్యేకతలు

నాలుగు గ్రామాల సరిహద్దులో ఉన్న ఈ కోవెలకు తూర్పు దిశలో పాలమాకుల,ఉత్తరాన రాజగోపాల్ పేట, దక్షిణం వైపు వెంకటాపూర్, పడమర దిక్కున ముండ్రాయి గ్రామాలున్నాయి. ఆలయం పక్కనే బండరాళ్ల మధ్యన స్వామివారి నామం ఆకారంలో ఉన్న విష్ణు, బ్రహ్మ శివ గుండం, పక్కనే లక్ష్మి, సరస్వతి, పార్వతి గుండంగా పిలువబడే కొనేరు ఉంది. అనారోగ్యంగా ఉన్నవారు గుండంలో స్నానం చేసి ఆలయం వద్ద 21 రోజులు నిద్రిస్తే వ్యాధులు తొలగిపోయి సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారని ప్రచారంలో ఉంది. ఆలయం వెనుక బాగంలో రాజగోపాల్ పేట గ్రామ సరిహద్దులో ఎత్తైన గుబ్బడిగుట్ట ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. దీనిపై ఎక్కిచూస్తే చిన్నకోడూరు మండలంలోని శనిగరం చెరువు స్పష్టంగా కనిపించడమే కాకుండా ప్రకృతి అందాలతో సుందర దృశ్యాలు కనువిందు చేస్తాయి.

మహిమగల అష్టలక్ష్మి అమ్మవారు

దత్తాత్రేయ ఆలయానికి సమీపంలో 36 సంవత్సరాల కిందట రాజగోపాల్ పేట గ్రామానికి చెందిన ఏల ఊశయ్య మహాలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని నిర్మించారు. ప్రతి యేట జాతర జరిగే సమయంలో దత్తాత్రేయుని దర్శన అనంతరం అమ్మవారికి మొక్కులు తీర్చుకుంటే సకల శుభాలు కల్గుతాయని మహిళల నమ్మకం. ఆలయంలో అష్టలక్ష్మి, సాయిబాబ, వినాయకుడు, పోతరాజు, పులి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. జాతర రోజున అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసేలా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్మాణకర్త ఊశయ్య తెలిపారు.

దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

రైతు సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రుద్రారం లింగం అన్నారు. దుబ్బాక మండల కేంద్రంలో దుబ్బాక మండల గొర్రెల కాపరుల సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గొర్రెల కాపరుల సంఘం సభ్యులు మాట్లాడుతూ దుబ్బాక మండలం పద్మనాభునిపల్లి గ్రామానికి చెందిన (తమ కులస్తుడు) రుద్రారం లింగం ఇటీవల దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులవ్వడం చాలా సంతోషకారమన్నారు. తదనంతరం దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రుద్రారం లింగం మాట్లాడుతూ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి,ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాల్ని అవగాహన కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వాల హయాంలో రైతులకు జరగని మేలు సీఎం కేసీఆర్ నాయకత్వంలోప్రతి ఒక్క రైతుకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన మంత్రి హరీశ్‌రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బట్టు యెల్లం,కుర్మ సంఘం మండల అద్యక్షుడు చిర్ర తిరుపతి, అఖిల భారత యాదవ మహాసభ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్,బూరు పోశమల్లు, చింతకుల కనకరాజు,కంపె ప్రశాంత్, లక్ష్మణ్,పర్శరాములు, మల్లయ్య, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించాలి

● సీడీపీవో వెంకట రాజమ్మ



నవతెలంగాణ-మర్కుక్

పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించాలని ఐసీడీఎస్ సీడీపీవో వెంకట రాజమ్మ సూచించారు. మండల కేంద్రమైన మర్కుక్‌లో అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు నైపుణ్య అభివృద్ధిపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషన్ అభియాన్‌లో బాగంగా బలహీన నవజాత శిశువుల సంరక్షణ, తీవ్రలోప పోషణ ఉన్న పిల్లలను గుర్తించి, సంరక్షణలో కుటుంబాలకు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ గజ్వేల్ బ్లాక్ కో ఆర్డినేట్ కిరణ్, సూపర్‌వైజర్ దేబోరా రాణి, భవాని తదితులున్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవ తెలంగాణ-సిద్దిపేట

జిల్లా కలెక్టరేట్‌లో ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న ఉద్యోగి చరణ్ ఇటీవల మరణించారు. ఆయన కుటుంబ ఆర్థిక పరిస్థితి చూసి జిల్లా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ ఉద్యోగులందరూ కలసి రూ.1.16 లక్షల ఆర్థక సాయం అందించినట్లు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కోమండ్ల విక్రం రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉద్యోగస్తులు ఇచ్చిన విరాళాలు అందించామని, వారి కుటుంబం యొక్క పరిస్థితిని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి హరీశ్ రావు దృష్టికి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి తగు సహాయం చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు. విరాళాలు అందించిన ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంగం నాయకులు నిమ్మా సురేందర్ రెడ్డి, సుమన్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్, సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన అక్కారం అనసూయ ఇటీవల అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందాడు. శుక్రవారం సేవా రత్న అవార్డు గ్రహీత మర్కుక్ మండల బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ గారు శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 4 వేల ఆర్థిక సహాయం అందజేశారు. భిక్షపతి, మల్లేశ్,నర్సింలు ,మల్లయ్య,పెద్ద బాలయ్య, కనకయ్య పరుశారాం తదితరులున్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులకు పరామర్శ



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలంలోని పలుగుగడ్డ గ్రామానికి చెందిన గువ్వ కిష్టమ్మ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక సర్పంచ్ శ్రీపతి రాజేశ్వరి రవి వారి కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. అంతరం తన సొంత ఖర్చులతో 50 కిలోల సన్న బియ్యం అందించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. కార్యక్రమములో గ్రామ బిఅరెస్ గ్రామశాఖ అధ్యక్షులు పిట్టల అంజయ్య,గ్రామ కో ఆప్షన్ సభ్యులు కనకయ్య, మాజీ సర్పంచ్ పోచయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు,గ్రామ బిఅరెస్ యూత్ అధ్యక్షులు కృష్ణ, నర్సింలు, రాములు, కనకరాజు,కర్ణకర్, నర్సింలు, రాజు, ఐలయ్యా, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయం



నవతెలంగాణ-బెజ్జంకి

కంటి వెలుగు పరీక్షలకు తరలివచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా ఆరోగ్య కేంద్రం సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమని సర్పంచ్ ద్యావనపల్లి మంజుల కొనియాడారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు పరీక్షల కేంద్రాన్ని సర్పంచ్ ద్యావనపల్లి మంజుల సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వెలుగు పరీక్షలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి వినోద్ బాబ్జీ కోరారు. సూపర్‌వైజర్ సులోచన, పంచాయతీ కార్యదర్శి ప్రణీత్ రెడ్డి పాల్గొన్నారు.

జాతరలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి

● అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు స్వయంభూ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని సీఐ జానకిరామ్ రెడ్డి, ఎస్సై కిరణ్‌రెడ్డితో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాలుగు రోజులపాటు జరగనున్న పుల్లూరు బండ జాతరకు ఆలయ కమిటీ, గ్రామపంచాయతీ పాలకవర్గం అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఆరోగ్య సమస్యలు వచ్చిన జాతరలోని మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. బండంత పోలీసుల పర్యవేక్షణలో జాతర జరిగే విధంగా భద్రత ఏర్పాట్లను పోలీసు అధికారులు పర్యవేక్షిస్తారన్నారు. భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరేష్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ రంగాచార్యులు, డైరెక్టర్లు కోడూరు శ్రీనివాస్, కె.బాలయ్య, కనకం మల్లేశం, ఆలయ వంశపారంపర్య అర్చకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలసిన కొండపోచమ్మ ఆలయ కమిటీ



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలంలోని తిగుల్ నర్సాపూర్ లోగల శ్రీ కొండపోచమ్మ జాతర ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఆర్థిక వైద్యరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావును, ఎంపీ ప్రభాకర్ రెడ్డి, గజ్వేల్ ఏఎంసీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ తో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అందించిన కొండపోచమ్మ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, ఇఓ మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, డైరెక్టర్ లు కనకయ్య జానకిరాము, ఆర్కే శ్రీనివాస్, సంతోష్ తదితరులు ఉన్నారు

ఆయిల్ పామ్ పంటలకు ప్రభుత్వం చేయూత



ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట

ఆయిల్ ఫామ్ పం ట సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం మండలంలోని వెంకట్రా వుపేట శివారులో ఆయిల్ ఫామ్ పంట చెలును పరిశీలిం చి, అనంతరం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డితో కలిసి మాట్లాడారు. దుబ్బాక నియోజకవర్గంలో ఆయిల్ ఫామ్ పంటను పెద్ద ఎత్తున సాగు చేయడం చేశారని తెలిపారు. ఆయిల్ ఫేడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం ఆయిల్ ఫామ్ సాగుకు అనువైన వాతావరణం ఉందని, రైతుల లాభాల బాట పట్టనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ ఆయిల్ ఫేడ్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. మండలంలోని పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివ ప్రసాద్,ఆయిల్ ఫేడ్ జిల్లా ఇంచార్జి ప్రవీణ్ రెడ్డి, మిరుదొడ్డి ఎంపీపీ గజ్జెల సాయిలు, తొగుట వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, మండల పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు బోధనం కనకయ్య మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు సిరినేని గోవర్ధన్ రెడ్డి, ఏవో మోహన్, హర్టీ కల్చర్ అధికారులు సౌమ్య, భాస్కర్ రెడ్డి, మమత, విజయ్, హరీష్, ప్రవీణ్, అరవింద్, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

కంటి చూపు బాగుంటే ప్రతిదీ చూడవచ్చు



ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి

నవతెలంగాణ-చేర్యాల

కంటి చూపు బాగుంటే ప్రతిదీ చూడవచ్చని జనగామ ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. చేర్యాల పట్టణ కేంద్రం తోపాటు మండలంలోని ఆకునూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కేంద్రాలను శుక్రవారం ఎమ్మెల్యే సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చూపు బాగున్నప్పుడే మంచి చెడును చూడవచ్చునని, కండ్లు లేనివారి జీవితం చీకటి మయమని అది వర్ణించలేమని పేర్కొన్నారు. ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్,చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప-శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం,చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్,మున్సిపల్ కమిషనర్ జి.రాజేంద్ర కుమార్, ఆకునూరు సర్పంచ్ చీపురేఖ, ఎంపీటీసీ టీ. సుధారాణి,పంచాయతీ కార్యదర్శి పులి బాలయ్య, వైద్య అధికారులు, ఏఎన్ఎమ్ లు, ఆశాలు పాల్గొన్నారు.

మల్లన్న సాగర్‌ను సందర్శించిన అస్సాం రాష్ట్ర ఇరిగేషన్ అధికారులు



నవతెలంగాణ-తొగుట

సిద్దిపేట జిల్లా తోగుట మండలంలో గల మల్లన్న సాగర్ ప్రాజెక్టు అస్సాం రాష్ట్ర నీటిపారుదల శాఖ ఆదికారులు సందర్శించారు.శుక్రవారం ఈ ఎన్సీ హరిరాం ఆధ్వర్యంలో అస్సాం రాష్ట్ర నీటిపారుదల డిప్యూటీ చీఫ్ ఇంజనీర్,టీమ్ అధికారులు ప్రాజె క్టును సందర్శించారు. ఈ సందర్భంగా ఈ ఎన్సి హరిరాం ప్రాజెక్టు నిర్మాణం పనులు,సాగులోకి వచ్చే ఆయకట్టు వివరాలు వారికి వివరించాడు. మల్లన్న ప్రాజెక్టు నీటి సామర్థ్యం 50 టీఎసీలు కాగా ఇప్పటి వరకు 16 టీఎసీల నీరును ప్రాజెక్టులో నిలువ చేశామని చెప్పారు. దీంతో అస్సాం అధికారులు సంతృప్తి చెందారు.

దుబ్బాక అభివృద్ధికి కృషి చేస్తా

ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

దుబ్బాక అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మెదక్ పార్లమెంట్ సభ్యులు, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వెంక టరావుపేటలో రూ. 25 లక్షలతో నిర్మించిన వాటర్ ట్యాంకుకు, ఐదు లక్షలతో నిర్మించనున్న రెండు బస్టాండ్ లకు,రూ.10 లక్షల తో నిర్మించనున్న ఎస్సీ మాల కమ్యూనిటీ హాల్ కు భూమి పూజ చేశారు. ఇటీవల మరణించిన వడ్డే రాములు కుటుంబాన్ని, గ్రామ రైతు బంధు అధ్యక్షులు బండారు స్వామి గౌడ్ భార్య కవిత అనారోగ్యంతో బాధపడుతుండగా ఇరు కుటుంబాల సభ్యులను పరామర్శించారు. లింగంపేటలో మరణించిన సయ్యద్ మోజం కుటుంబాన్నిఅనారోగ్యంతో బాధపడుతున్న మాజీ సర్పంచ్ గొడుగు అంజయ్య భార్య కనుకవ్వ ను పరామర్శించారు. తొగుటలో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. అయన వెంట బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు,మాజీ,తాజా సర్పం చ్,ఎంపీటీసీ,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కంటి చూపు రక్షణ కోసం జాగ్రత్తలు తప్పనిసరి



నవతెలంగాణ-దుబ్బాక

కంటి చూపు రక్షణ కోసం ప్రతి ఒక్కరు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి సూచించారు. శుక్రవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 16 వ వార్డు పాత గ్లోబల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని చైర్ పర్సన్ వనిత భూమి రెడ్డి, కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డితో కలిసి పరిశీలించారు. నేటివరకు 57 మంది పురుషులు, 89 మంది స్త్రీలకు కలిపి మొత్తం 146 మందికి కంటి పరీక్షలు చేయడం జరిగిందన్నారు. తిమ్మాపూర్ పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ జి.భార్గవి, క్యాంపు మెడికల్ ఆఫీసర్ కే.పల్లవి, క్యాంపు కోఆర్డినేటర్ కే.దయాకర్, పలువురున్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ వాహనాదారుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-బెజ్జంకి

ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టిన సంఘటన మండల పరిదిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామ స్టేజ్ వద్ద రాజీవ్ రహదారిపై శుక్రవారం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం కూనం రాములు వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కూలీ పనులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళున్న క్రమంలో కరీంనగర్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని రాజీవ్ రహదారిపై ఢీకొట్టింది. దీంతో వాహదారుడికి కాలు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి బాధితుడికి అంబులెన్స్‌లో సిద్దిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి వివరాలు నమోదు చేశారు. లారీ డ్రైవర్ పరారీలో ఉండగా వాహనాన్ని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు.